ప్రజాశక్తి

శుక్రవారం 2 ఆగష్టు 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

'తల్లికి వందనం'పై

తప్పుడు ప్రచారం సిగ్గుచేటు

- ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ప్రభుత్వం అమలు చేస్తుంది..
- పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి స్వామి

పింఛన్ అందజేస్తున్న మంత్రి స్వామి

ప్రజాశక్తి-శింగరాయకొండ

తల్లి వందనం పథకంపై వైసిపి తప్పుడు ప్రచారం సిగ్గుచేటని రాష్ట్ర సాంఘిక సంక్షేమ సాధికారిక, దివ్యాంగుల, వృద్ధుల సంక్షేమం, సచివాలయ మరియు గ్రామ వాలంటీర్ల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. గురువారం శింగరాయకొండ మండలం, పాకల, ఊళ్లపాలెం గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులకు స్వయంగా మంత్రి పింఛన్ అందజేశారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి స్వామి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్ నాలుగు వేల రూపాయలు పెంచామని, పింఛన్ల పెంపుతో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక భద్రతా పింఛన్లను ప్రవేశపెట్టింది తెలుగుదేశం ప్రభుత్వమేనన్నారు. టిడిపి ప్రభుత్వం వస్తే పింఛన్లు సకాలంలో ఇవ్వలేరంటూ వైసీపీ తప్పుడు ప్రచారం చేసిందన్నారు. రికార్డు స్థాయిలో గత నెలలో మొదటి రోజే 95 శాతం, రెండో రోజుకు 99 శాతం ఫించన్ల పంపిణీ పూర్తి ▶ 3లో

పారిశ్రామికవాడలో

'రియల్' వ్యాపారం..!

- ఉపాధి చూపుతామని...
  తక్కువ ధరకు ప్లాట్ల కొనుగోలు
- ఆ తరువాత మూతేసిన వైనం..
- 100 ఎకరాల్లో పారిశ్రామిక వాడలో 50 చోట్ల మాత్రమే పని
- మిగతా చోట్ల అంతా తాళాలే..
- ఇదీ శింగరాయకొండ పారిశ్రామికవాడ పరిస్థితి

మూత వేసి ఉన్న ఫ్యాక్టరీ

పారిశ్రామిక వాడ

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఉపాధి కల్పన కోసం పరిశ్రమల ఏర్పాటుకు భూములను ప్రభుత్వాలు తక్కువ ధరలకు ఇస్తుంటాయి. శింగరాయకొండ పారిశ్రామికవాడలో కార్మికులు ఉపాధి పరిస్థితి అలా ఉంటే.. ఇక్కడ ఏకంగా ప్రస్తుతం రియల్ ఎస్టేట్ వ్యాపారమే సాగుతోంది. ప్లాట్ల అమ్మకాలు, కొనుగోళ్లు చేసే వారితో ఇక్కడ రియల్‌ఎస్టేట్ వాతావరణం సాగుతోంది. ఉపాధి కల్పిస్తామని చెప్పి.. ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తామని చెప్పిన వీరంతా అమ్మకాలు కొనుగోలు చేసుకుంటూ చివరకు తూతూ మంత్రంగా ఫ్యాక్టరీలు పెట్టారు. ప్రస్తుతం ఆ ఫ్యాక్టరీలు మొత్తం మూతపడ్డాయి. ప్రతి ఫ్యాక్టరీ ముందు తాళాలే దర్శనమిస్తున్నాయి.

శింగరాయకొండ మండలం పాత శింగరాయకొండ పరిధిలోని 100 ఎకరాలలో పారిశ్రామికవాడను నెలకొల్పారు. 2001లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం శ్రీకారం చుట్టి.. ఆ తర్వాత 2004లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి ▶ 3లో



మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

నాసిరకం సీడ్ సరఫరా చేయకుండా చర్యలు

▶ మెయిన్ 5లో

పింఛన్లు పంపిణీ చేస్తున్న మంత్రి గొట్టిపాటి

'వెలిగొండ'ను పూర్తి చేసేందుకు కృషి

▶ 8లో

నిలిచిన వైద్య కళాశాల నిర్మాణ పనులు

- విడుదల కాని రూ.50 కోట్ల బిల్లులు
- సిబ్బంది, సామగ్రిని సర్దేసిన మేఘా నిర్మాణ సంస్థ

నిర్మాణంలో ఉన్న వైద్య కళాశాల

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల వైద్య కళాశాల నిర్మాణ పనులు నిలిచిపోయాయి. గత వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్ నియోజకకేంద్రాల్లో వైద్య కళాశాలల నిర్మాణాలు జరపాలన్న నిర్ణయం మేరకు బాపట్లకు వైద్య కళాశాల మంజూరైంది. ఆ తరువాత బాపట్ల జిల్లా కావడంతో ఇక్కడ 500 పడకల ఆసుపత్రి, వైద్య కళాశాల భవనాల నిర్మాణాలకు రూ.550 కోట్లు మంజూరయ్యాయి. పట్టణం నుంచి జమ్ములపాలెం వెళ్లే రోడ్డులో 55 ఎకరాలను కేటాయించారు. 2021 మేలో అప్పటి ముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. వైద్యకళాశాల ఏర్పాటులో భాగంగా 500 పడకలతో బోధనాసుపత్రి, విద్యార్థులకు వసతిగృహ భవనాలు, నర్సింగ్ కళాశాల భవనాలు, తరగతి గదులు, మెస్, క్యాంటీన్‌ల నిర్మాణాలు జరగాల్సి ఉంది. గడిచిన ఏడాది చివరి నాటికి వైద్య కళాశాల, బోధనాసుపత్రి భవన నిర్మాణాలు పూర్తి చేసి 2025–26 విద్యాసంవత్సరం నుంచి బాపట్ల వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ తరగతులు ప్రారంభించే దిశగా పనులు చేపట్టారు.

రాష్ట్రంలో నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి బాపట్ల వైద్య కళాశాల పనులు పునాది దశలోనే ఉన్నాయి. ప్రధాన భవనం పనులు పునాదులు పూర్తయ్యి.. పిల్లర్ల దశలో ఉండిపోయాయి. ఈ నేపథ్యంలో వైద్య కళాశాల పనులను చేపట్టిన మేఘా నిర్మాణ సంస్థ గత నెల రోజులుగా పనులు నిలిపివేయడం జరిగింది. చేసిన పనులకు సంబంధించి బిల్లులు విడుదల కావడంతో సదరు సంస్థ పనులు నిలిపివేసినట్లు తెలుస్తోంది. బాపట్ల వైద్యకళాశాల ▶ 3లో

మంచి పోరాటము పోరాడితిని, నా పరుగు కడ ముట్టించితిని, విశ్వాసము కాపాడుకొంటిని
నా కొరకు నీతి కిరీటముంచబడియున్నది. 2తిమోతి 4:7

ఆదరణ స్తుతి కూడిక

పాస్టర్ మెండా చిట్టిబాబు గారు
జననం : 10-01-1961 తిరుగు ప్రయాణం : 23-07-2024

తేది 3 ఆగష్టు 2024 శనివారం
ఉదయం 10 గం.లకు, ఒంగోలు,
ఆదరణ ప్రార్థన మందిరం, పాత సుజాతనగర్
2వలైను, వి.ఐ.పి రోడ్డులోని
మా స్వగృహమునందు
" ఆదరణ స్తుతి కూడిక " జరుగును.
కావున తెలియపరచడమైనది.

భార్య : కె.హేమలత
ఎల్.ఎఫ్.ఎల్ .హెచ్ ఎం, ఎంపిపి స్కూల్,
సత్రం బజార్ ,ఉప్పుగుండూరు.

కుమార్తె - అల్లుడు : మనోజ్ఞ - శశికాంత్
మనవరాలు : అన్విక రేచల్
కుమార్తె : మన్విత
మరియు కుటుంబ సభ్యులు

నోటీసు

మహారాజశ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.1338/2023 లో I.A.1339/2023 లో OS. No: 53/2005

Between:

కుర్రా సుబ్బారావు (డైడ్) & ఇతరులు ..... వాదులు

V/s

మించాల వెంకమ్మ (డైడ్) & ఇతరులు ....ప్రతివాదులు

R26) మర్రి వెంకటేశ్వర్లు (D-10), S/o వెంకయ్య, వయసు 65 సం.లు, హిందూ, కరేడు గ్రామం,ఉలవపాడు మండలం, ప్రకాశం జిల్లా.
R27) మసనం నాగేశ్వరమ్మ (D-11), W/o కిష్టప్ప, వయసు 58 సం.లు, హిందూ, యాదవపాలెం, చీరాల.
R28) నూకసాని లీల, (D-12), W/O మాలకొండయ్య, వయసు 45 సం.లు, హిందూ, ముత్యాలపాడు,కావలి మండలం.
R29) మించాల ధనమ్మ, (D-13), W/O లేటు యానాది, వయసు 52 సం.లు, హిందూ, యాదవపాలెం, చీరాల.
R30) మించాల సాంబశివరావు, (D-14), S/o లేటు యానాది, వయసు 33 సం.లు,హిందూ, ING వైశ్యా బ్యాంక్ మాజీ ఉద్యోగి, 19వ వార్డు కౌన్సిలర్, యాదవపాలెం, చీరాల.
R33) చుక్కా సుబ్బులు, (D-17), W/o వెంకటేశ్వర్లు, వయసు 62 సం.లు, హిందూ, గంగమ్మ గుడి దగ్గర, యాదవపాలెం,చీరాల,
R34) పాకాల వెంకాయమ్మ, (D-18), D/o నాగయ్య, W/o సత్యనారాయణ, వయసు 66 సం.లు, హిందూ, గంగమ్మ గుడి దగ్గర, యాదవపాలెం, చీరాల,
R36) మించాల నాగేశ్వరరావు,(Died)(D-20), S/o కనకయ్య, వయసు 40 సం.లు, హిందూ, వ్యవసాయం, గంగమ్మ గుడి దగ్గర, యాదవపాలెం, చీరాల.
R37) కొమ్మూరి సత్యనారాయణ, (D-21), S/o రామమోహనరావు, వయసు 36 సం.లు, హిందూ, వ్యాపారం, శ్రీ శ్రీనివాస హౌసింగ్ కాలనీ, ఇంటి నెం:37, అక్కాయపాలెం పంచాయతీ, వేటపాలెం మండలం,
R38) వెలవల సుబ్బులు, (D-22), W/O మస్తాన్, వయసు 45 సం.లు, హిందూ, గంగమ్మ గుడి దగ్గర, యాదవపాలెం, చీరాల,
R39) పందరబోయిన దుర్గమ్మ, (Died)(D-23), W/o సుబ్బయ్య, వయసు 65 సం.లు, హిందూ, గంగమ్మ గుడి దగ్గర, యాదవపాలెం, చీరాల,
R40) గ్రంధి కాశీవిశ్వనాధం, (D-24), S/o లోకనాధం, వయసు 48సం.లు, హిందూ, షాప్ నెం:1037,MGC మార్కెట్, చీరాల,
R41) తోట వెంకాయమ్మ, (D-26), W/O భద్రయ్య, వయసు 46 సం.లు, హిందూ, పాతచీరాల.
R42) పాకాల నాగేశ్వరరావు, (D-27), S/o సత్యనారాయణ, వయసు 50 సం.లు, హిందూ, గంగమ్మ గుడి దగ్గర, యాదవపాలెం, చీరాల.
R43) కన్నెదారు ధనలక్ష్మి, (D-28), W/O కోటయ్య, వయసు 50 సం.లు, హిందూ, ఆంధ్రా బ్యాంక్ దగ్గర, చీరాల.
R44) దాసరి సత్యవతి, (D-29), W/O మాల్యాద్రి, C/O పాకాల శ్రీనివాసరావు, వయసు 45 సం.లు, హిందూ,యాదవపాలెం, చీరాల.
R45) పాకాల వెంకాయమ్మ (D-30), W/O లేటు కృష్ణారావు, వయసు 58 సం.లు, హిందూ, గోపాల్ నగర్, సంపత్ నగర్ కాలనీ దగ్గర, కొత్తపేట పంచాయతీ, వేటపాలెం మండలం.
R46) పాకాల వెంకటేశ్వర్లు (D-31), S/o కృష్ణారావు, వయసు 40 సం.లు, హిందూ, గోపాల్ నగర్, సంపత్ నగర్ కాలనీ దగ్గర, కొత్తపేట పంచాయతీ,వేటపాలెం మండలం.
R47) పాకాల శ్రీనివాసరావు, (D-32), S/o కృష్ణారావు, వయసు 37 సం.లు, హిందూ, కనపర్తి, అమ్మనబ్రోలు మండలం, ప్రకాశం జిల్లా.
R48) పాకాల సాంబశివరావు, (D-33), S/o కృష్ణారావు, వయసు 35 సం.లు, హిందూ, గోపాల్ నగర్, సంపత్ నగర్ కాలనీ దగ్గర, కొత్తపేట పంచాయతీ,వేటపాలెం మండలం.
R49) పాకాల నాగేశ్వరరావు, (D-34), S/o కృష్ణారావు, వయసు 32 సం.లు, హిందూ, గోపాల్ నగర్, సంపత్ నగర్ కాలనీ దగ్గర, కొత్తపేట పంచాయతీ, వేటపాలెం మండలం.
R50) బంకా సామ్రాజ్యం, (D-35), W/O రవికుమార్, వయసు 28 సం.లు, హిందూ, గంగమ్మ గుడి దగ్గర, యాదవపాలెం, చీరాల.
R51) పాకాల సుబ్బులు, (D-36),W/o వెంకటేశ్వర్లు, వయసు 60 సం.లు, హిందూ, గంగమ్మ గుడిదగ్గర, యాదవపాలెం, చీరాల.
R52) పాకాల వెంకటేశ్వర్లు, (D-37), S/o అక్కయ్య, వయసు 65 సం.లు, హిందూ,గంజిపాలెం, చీరాల.
R53) మించాల సీతా మహాలక్ష్మి, (D-38), W/O లేటు ముసలయ్య @ యల్లమంద, వయసు 40 సం.లు, హిందూ, గృహిణి, యాదవపాలెం, చీరాల.
R54) మించాల సత్యనారాయణ, (D-39), S/o లేటు ముసలయ్య @ యల్లమంద, వయసు 21 సం.లు, హిందూ, యాదవపాలెం, చీరాల.
R55) మించాల కిషోర్, (D-40), S/o లేటు ముసలయ్య @ యల్లమంద, వయసు 19సం.లు, హిందూ, యాదవపాలెం, చీరాల.
R56) మించాల ఝాన్సి, (D-41), D/o లేటు ముసలయ్య @ యల్లమంద, హిందూ, యాదవపాలెం, చీరాల.
R61) జాజుల కుమారి, (D-46), W/o వెంకటేశ్వర్లు, వయసు 30 సం.లు, హిందూ, గంగమ్మ గుడి దగ్గర, యాదవపాలెం, చీరాల.
R64) చుక్కా కోటేశ్వరమ్మ, (D-49), W/O గంగయ్య, వయసు 24 సం.లు, హిందూ, గృహిణి, గంగమ్మ గుడి దగ్గర, యాదవపాలెం, చీరాల.
R66) మించాల తిరుపతమ్మ, (D-51), D/o లేట్ యల్లమంద, వయసు 20 సం.లు, హిందూ, గంగమ్మ గుడి దగ్గర, యాదవపాలెం, చీరాల.
R68) వల్లు కోటమ్మ (D-53),W/O కృష్ణారావు, వయసు 36 సం.లు, హిందూ, శ్రీనివాస థియేటర్ఎదురు, బాపట్ల,గుంటూరుజిల్లా.
R71) కొమ్మనబోయిన వెంకాయమ్మ, (D-56), W/o శ్రీను, వయసు 34 సం.లు, హిందూ, అనుమల్లిపేట, వేటపాలెం మండలం.
R72) జాజుల ఉమ, (D-57), W/O లేటు శ్రీను, వయసు 44 సం.లు, హిందూ, గంగమ్మ గుడి దగ్గర, యాదవపాలెం, చీరాల.
R73) కొత్తగొర్ల లక్ష్మి, (D-58), W/o వెంకటరావు, వయసు 42 సం.లు, హిందూ,యాదవ బజార్, పందిళ్లపల్లి, వేటపాలెం మండలం.
R74) కొత్తగొర్ల రమ, (D-59), W/o వెంకటరావు, వయసు 41 సం.లు, హిందూ, గంగమ్మగుడి దగ్గర, యాదవపాలెం, చీరాల.
R75) పులి విజయ, (D-60), W/o వెంకటరావు, వయసు 40 సం.లు, హిందూ, పాతచీరాల.
R76) చుక్కా ఆంజనేయులు, (D-61), S/o వెంకటేశ్వర్లు @ చిన్న, వయసు 36 సం.లు, హిందూ, శివాలయందగ్గర, యాదవపాలెం, చీరాల.
R77) చుక్కా కృష్ణ, (D-62), S/o వెంకటేశ్వర్లు @ చిన్న, వయసు 34సం.లు, హిందూ, శివాలయందగ్గర,యాదవపాలెం, చీరాల.
R78) పులి మాధవి, (D-63), W/o కోటేశ్వరరావు 32 సంవత్సరాలు, హిందూ, అక్కాయపాలెం, వేటపాలెం మండలం.
R79) గొర్ల భూలక్ష్మి, (D-64), W/o శివయ్య, వయసు 30 సం.లు, హిందూ,శివాలయం దగ్గర, యాదవపాలెం, చీరాల.
R80) నక్కల కోటేశ్వరమ్మ (D-65), W/o సుబ్బారావు, వయసు 26 సం.లు, హిందూ, యాదవ బజార్, కారంచేడు గ్రామం & మండలం.
R81) గద్దం తిరుపతమ్మ, (D-66), W/O సురేష్, వయసు 24 సం.లు, హిందూ, కీర్తివారిపాలెం, చీరాల మండలం.
R82) చుక్కా నాగరాజు, (D-67), S/o లేటు వెంకటేశ్వర్లు @ చిన్న, వయసు 22 సం.లు, హిందూ, శివాలయందగ్గర, యాదవపాలెం, చీరాల.
R89) మించాల పృధ్వీ రాజేష్, (D-75), S/o లేటు సాంబశివరావు, వయసు 24 సం.లు, హిందూ, గంగమ్మగుడి దగ్గర, యాదవపాలెం, చీరాల.

పై నెంబరు గల దావానందు పిటిషనరు అయినటువంటి బత్తుల ఆదిలక్ష్మి **(D25)** గారు IA.1338/2023, IA.1339/2023 అను పిటిషన్లను తన తరుపున దస్తావేజులను స్వీకరించవలసినదిగా మరియు తనను సాక్షిగా విచారించవలసినదిగా దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్లపై పై ఉదహరించిన ప్రతివాదులైనటువంటి అందరికీ నోటీసులు జారీ చేయవలసినదిగా శ్రీయుత కోర్టువారు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. అందు నిమిత్తమై శ్రీ కోర్టువారు నోటీసు నిమిత్తమై ది21-08-2024కు వాయిదా వేసియున్నారు. సదరు తేదీన మీరు స్వయముగా గాని లేదా న్యాయవాది ద్వారాగాని శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలసినది. లేని ఎడల పై పిటిషన్లను, మీ పరోక్షమందు తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

// కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం //

వాయిదా తేదీ: 21-08-2024

పిటిషనరు మరియు 25వ ప్రతివాది తరపున న్యాయవాది
టి.శ్రీకాంత్, ఆడ్వకేట్, చీరాల.

కాకానిపాలెంలో నేత్రదానం

ప్రజాశక్తి - అద్దంకి

నేత్రదానం వలన ఎందరికో కంటి చూపు ఏర్పడే అవకాశం ఉందని, సమాజంలో ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన కలిగి ఉండాలని రోటరీ క్లబ్ అధ్యక్షులు వీరయ్య అన్నారు. పట్టణంలోని కాకానిపాలెంకు చెందిన బెజవాడ సుబ్బులు (90) గురువారం ఉదయం మృతి చెందారు. ఆమె కుమారులు సుబ్బారావు, రామారావు, శ్రీనివాసరావు అంగీకారంతో పెదకాకాని శంకర కంటి ఆసుపత్రికి రోటరీ సమాచారం ఇవ్వడంతో డాక్టర్ చేతన బృందం వచ్చి మృతురాలి కార్నియాలను సేకరించి శంకర కంటి ఆసుపత్రికి తరలించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరావు, పూర్వ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వన్ టౌన్ సిఐ శేషగిరిరావు బదిలీ

ప్రజాశక్తి - చీరాల

వన్ టౌన్ సిఐ శేషగిరిరావుకు స్థానచలనం కలిగింది. ఆయనను బదిలీ చేస్తూ గుంటూరు రేంజి ఐజి సర్వ శ్రేష్టత్రిపాఠి బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో ప్రస్తుతం గుంటూరు రేంజ్ విఆర్‌లో ఉన్న ఎం శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఆయనకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. ఎన్నికలకు కొద్ది రోజుల ముందే శేషగిరిరావు చీరాలలో పోస్టింగ్ తెచ్చుకున్నప్పటికీ ఆయన ఆకస్మిక బదిలీ చర్చనీయాంశమైంది.

6నుండి ఎస్సీ, ఎస్టీ బ్యాక్ పోస్టుల ఎంపిక

ప్రజాశక్తి - బాపట్ల

సాంఘికసంక్షేమ శాఖ జిల్లా అధికారి రాజదెబోరా

ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్ లాగ్ ఖాళీల భర్తీ కొరకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి రాజదిబోరా గురువారం తెలిపారు. 2023 మార్చి 25న విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దు కావడంతో తిరిగి 2024 జూలై 9న బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టాలని న్యాయస్థానం ఆదేశాల మేరకు తిరిగి నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. ఈ పోస్టుల భర్తీ ప్రక్రియ తిరిగి చేపట్టనున్నట్లు తెలిపారు. 5,116 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకొన్నారని అన్నారు. నోటిపికేషన్‌లో పేర్కొన్న ప్రాథమిక అర్హతైన తెలుగు, ఇంగ్లీషు భాషల్లో చదవడం, వ్రాయడంలో అభ్యర్థుల సామర్థ్యం, నిర్ధారణ పరీక్ష గుంటూరు సిద్దార్ధ నగర్‌లోని జెకెసి న్యాయ కాలేజీలో నిర్వహిస్తారని తెలిపారు. అభ్యర్థులు అధికారిక వెబ్ పోర్టల్ https://guntu-rap.in /2023ను సందర్శించి తగిన వివరాల తెలుసుకొని తమ అప్లికేషన్ రిసిస్టర్‌ను డౌన్ లోడ్ చేసుకొని ఈనెల 6నుండి ఒరిజినల్ ఆధార్ కార్డు అప్లికేషన్ రిసిప్ట్ తీసుకుని నిర్దేశించిన సమయాల్లో పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని తెలిపారు. 86 డ్రెయిన్ క్లీనర్ పోస్టులు, 385 గ్యాంగ్ మజ్దూర్ పోస్టులకు ఈనెల 6న, 2840 పబ్లిక్ పోస్టులకు ఈనెల 7, 8, 9తేదీల్లో, 974 స్వీపర్ పోస్టులకు ఈనెల 12న, 235 హెూల్ టైం సర్వెంట్ పోస్టులు, 596 పోస్టుల కు ఈ నెల 13న ఎంపిక నిర్వహిస్తారని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

CHANGE OF NAME

I, **PODATHARAPU ANIL,** (Old Name), S/o. Venkateswarlu, Residence 44-139-303, Sri Krishna Nagar, Pernamitta (Rural), Santhanuthalapadu Mandal, Prakasam Distrtict, Andhra Pradesh
I have changed my name from **PODATHARAPU ANIL to PODATHARAPU AKSHANTH ANIL** (New name)
Here after my name is known as
PODATHARAPU AKSHANTH ANIL
as per affidavit dated **01/08/2024**
before Public Notary, Ongole.

CHANGE OF SURNAME

I, **LAKKIREDDY HARSHA VEENA** (OLD NAME) legally wedded spouse of Name **LAKKIREDDY SUNEEL KUMAR REDDY** R/o D.No.3-308, 60 Feet Road, Sai Veena Children Hospital, Ongole, Prakasam District, Pin 523001, Andhra Pradesh, India, have changed My Surname to **PALAVALLI HARSHA VEENA** (New Name) Hence forth I will be known as **PALAVALLI HARSHA VEENA** Will be applicable for all purposes.

IN THE COURT OF PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) BAPATLA..
O.S. No.219/2022.

Between:
Kurra Subba Rao .....Plaintiff..
And
Tella Ashok Kumar. .....Defendant

దావా సమను

పై నెంబరు దావా లో ప్రతివాది పై వాది ప్రోమిసరీ నోటు తాలూకు బాకి దావా దాఖలు చేసుకొనగా శ్రీ కోర్టు వారు ఆర్డర్ 38 రూల్ 5 నోటీసును ప్రతివాదికి పేపరు పబ్లికేషను ద్వారాదావా సమను ఉత్తర్వులు ఇచ్చియున్నారు.కావున ప్రతివాది అయిన Tella Ashok Kumar, S/o. Nageswara Rao, Kothapeta, Vetapalem Mandal, Bapatla District, వారు పై కోర్టు వారి ఎదుట ది.14-08-2024 న ఉదయం 10:30 ని,, లకు ప్రత్యక్షముగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలుపుకోవలెను, లేనియెడల మీ పరోక్షముగా శ్రీ కోర్టువారు Exparty గా తీర్మానించబడునని మీకు ఇందుమూలముగా తెలియపరచడమైనది.

వాయిదా తేది: 14-08-2024.

ఇట్లు,
Nallamothu Subba Rao
Advocate,
Bapatla-522101,
Cell No : 9866331763.

పేరు మార్పు

నేను గుమ్మడిల మణికంఠ, S/o గుమ్మడిల శేషయ్య (లేట్), నివాసం : డి.నెం. 3-334బి, అరవింద గోష్ వీధి, మార్కాపురం, ప్రకాశంజిల్లా, ఆంధ్రప్రదేశ్. నా యొక్క పూర్వపు పేరు **గుమ్మడిల మణికంఠ**, దత్తత స్వీకరణ తర్వాత నా పేరు **వెన్న శ్రీహరి** S/o **వెన్న వేంకటేశ్వర్లు మరియు వెన్న భాగ్యలక్ష్మి** (VENNA SRI HARI, S/o VENNA VENKATESWARLU, VENNA BAGYA LAXMI) గా మార్చబడినది. కావున నేటి నుండి నాపేరు **వెన్న శ్రీహరి** S/o **వెన్నా వెంకటేశ్వర్లు, వెన్న లక్ష్మి**గా పిలవబడును.

దత్తత స్వీకరణ తేది : 02-10-2006

పాస్ పోర్ట్ పోయినది

షేక్ ఖైరూన్ బి భర్త అహ్మద్ భాషా పామూరు ప్రకాశం జిల్లా అను నేను S2663701 నంబరు గల పాస్‌పోర్ట్ 07-04-2018 తేదీన పామూరులోని ఎన్జీవోకాలనీలో నివాసం ఉంటున్నాను. నేను ఇల్లు మారుతున్న సమయంలో నా యొక్క పాస్ పోర్ట్ పోవడం జరిగినది. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

ఇట్లు
షేక్.ఖైరూన్ బి,భర్త అహమ్మద్ భాషా
డోర్ నెంబర్ : 6-257, ఇరువురూ రోడ్
పామూరు, ప్రకాశం జిల్లా - 523108.

దావా సమన్లు
అండర్ ఆర్డరు 5 రూల్సు 1 & 5 ఆఫ్ సి.పి.సి.
కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం.278/2021

చెరుకూరి బాలమాలకొండయ్య ..వాది
వర్సెస్
మద్దెల పెద్దకొండయ్య .....ప్రతివాది
టు
ప్రతివాది : మద్దెల పెద్దకొండయ్య
తండ్రి మాలకొండయ్య
సాకిన్: పాతూరు, బొడ్డురాయి దగ్గర,
కనిగిరి టౌన్ & మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావా పరిహారములు పొందగోరి వాది మీపైన దావా దాఖలు చేసి యున్నారు. గనుక మీకు ఆక్షేపణలున్నచో తేది: 03-09-2024న పగలు 10.00 గంటలకు మీరు స్వయంగాగాని, ప్లీడరు ద్వారాగాని పైకోర్టువారి ఎదుట హాజరై తెల్పుకొనేది. లేనిచో మిమ్ములను ఎక్సుర్టీగా తీర్మానించబడునని తెలుసుకొనేది.

// By Order of the Court //

వాయిదా తేది : 03-09-2024
కనిగిరి **అబ్దుల్ గఫార్.షేక్**
తేది : 01-08-2024 వాది తరపు న్యాయవాది
కనిగిరి, ప్రకాశం జిల్లా

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

బాపట్ల జిల్లా, బల్లికురవ మండలం, నక్కబొక్కలపాడు గ్రామానికి చెందిన అట్లూరి నాగేశ్వరావు తండ్రి రామయ్యకు సంబందించిన భూమి 20-01-1986 లో నక్కబొక్కలపాడు గ్రామ కాపురస్తుడు అన్నవరపు శంకరయ్య వద్ద కొనుగోలు చేసిన ఈ భూమి కొణిదెన గ్రామ సర్వే నెం 728 రు లో ఉంది. సదరు య.1.00 భూమిని మార్టూరు సబ్ రిజిస్టార్ కార్యాలయంలో దస్తావేజు నెం 31/1986 తో రిజిస్టర్ జరిగింది. సంబంధిత దస్తావేజుల బ్యాగ్ తో 24-07-2024న మార్టూరు నుండి బల్లికురవ ఆటో లో వెళుతుండగా బల్లికురవ సెంటర్ లో ఈ బ్యాగ్ పోయింది. ఎవరికైనా దొరికిన చో దిగువ తెల్పిన అడ్రస్‌కు తెలియ జేయగలరు.

ఇట్లు
అట్లూరి నాగేశ్వరావు, తండ్రి రామయ్య,
నక్కబొక్కలపాడు (పోస్ట్)(గ్రామం)
బల్లికురవ (మం),బాపట్ల జిల్లా
సెల్..88975 75582

మధ్యాహ్న భోజన కార్మికులపై

రాజకీయ వేధింపులు ఆపాలి

సిఐటియు జిల్లా నాయకులు కల్పన

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

మధ్యాహ్న భోజన పథకం కార్మికులపై రాజకీయ వేధింపులు మానుకోవాలని సిఐటియు జిల్లా నాయకులు కల్పన అన్నారు. మార్కాపురం పట్టణంలోని స్థానిక సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొండనాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడినట్లు కార్మికుల పరిస్థితి తయారయిందని, గత వైసీపీ ప్రభుత్వంలో కన్నా కూటమి ప్రభుత్వంలోనే రాజకీయ వేధింపులు ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా రాజకీయ వేధింపులకు స్వస్తి పలకకుంటే ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా చిరుద్యోగులను రాజకీయ వేధింపులకు గురి చేయడం తగదన్నారు. ముఖ్యంగా మార్కాపురం, ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో అధికార పార్టీ నేతలు పాఠశాలలోని మధ్యాహ్న భోజన కార్మికులను లక్ష్యంగా చేసుకొని వేధింపులకు గురి చేస్తున్నారనీ, వారికి సంబంధిత శాఖల

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా నాయకులు కల్పన

ఉన్నతాధికారులు కూడా సహకరిస్తున్నారని విమర్శించారు. జీవో 94 ప్రకారం, స్టాండింగ్ కౌన్సిల్ ఉత్తర్వులు ప్రకారం ఎవరినీ తొలగించొద్దని డీఈవో ఆదేశాలు జారీచేసిన ఉత్తర్వులు మండల కేంద్రంలోని ఎంఈవోలు అమలు చేయడం లేదన్నారు. ఎటువంటి నిబంధనలు పాటించకుండా అక్రమంగా, కార్మికుల ఆరోగ్యం బాగోలేదని, కార్మికులు తామే మానుకున్నట్టుగా బలవంతంగా సంతకాలు తీసుకొని రాజీనామాల పేరుతో తొలగించడాన్ని ఆమె ఖండించారు. 24 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన కార్మికులుగా విద్యార్థులకు వండి వడ్డిస్తూ ప్రభుత్వం సకాలంలో వేత్తనాలు బిల్లులు ఇచ్చినా.. ఇవ్వకపోయినా అప్పులు చేసి సైతం విద్యార్థులకు వండి పెట్టామన్నారు. గత వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ హక్కుల సాధనకు సమ్మె బాట పట్టిన స్కీమ్ వర్కర్లకు కూటమినేతలు సంఘీభావం ప్రకటించిన సంగతిని మర్చిపోవద్దని అన్నారు. టెంట్ల వద్దకు వచ్చి మా ప్రభుత్వం వస్తే మీ కోర్కెలను తీర్చడమే కాకుండా, రాజకీయ వేధింపులు కూడా లేకుండా చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వ స్పందించి చిరు ఉద్యోగులైన మధ్యాహ్నం భోజన కార్మికులపై రాజకీయ వేధింపులు లేకుండా అడ్డుకట్ట వేయాలని లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మా బాలనాగయ్య తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాప్‌ను ప్రారంభిస్తున్న కందుల విఘ్నేశ్ రెడ్డి

రేషన్ దుకాణాలు ప్రారంభం

ప్రజాశక్తి-తర్లుపాడు

మండల కేంద్రమైన తర్లుపాడులో రెండు రేషన్ దుకాణాలను టీడీపీ యువ నాయకుడు కందుల విఘ్నేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ షాపుల ద్వారా ప్రజలకు అన్ని రకాల ఆహార పదార్థాలను పంపిణీ చేయడంలో గత ప్రభుత్వం విఫలమైందన్నారు. కేవలం బియ్యం మాత్రమే పంపిణీ చేసిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రేషన్ షాపులపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. బీసీ హాస్టల్ భవన నిర్మాణానికి ప్రాంతాన్ని పరిశీలించి, ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వసతి గృహ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పల్లె పోగు వరాలు, ఎన్డీఏ నేతలు మేకల వెంకట్, గౌతకట్ల సుబ్బయ్య, ఈర్ల శ్రీనివాసులు, కాలంగి శ్రీనివాసులు, షేక్ అఫ్రోజ్, గోసు వెంకటేశ్వర్లు, షేక్ ఖైరు పాల్గొన్నారు.

నిలిచిన వైద్య కళాశాల నిర్మాణం

(మొదటిపేజీ తరువాయి)

నిర్మాణాన్ని నాబార్డ్ నిధులు, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నిర్మించాల్సి ఉంది. ఈ మేరకు మొదటి దశలో రూ.297 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఇందులో నాబార్డు నుంచి రూ.252 కోట్లు నిధులు మంజూరు కాగా.. రూ.45 కోట్ల నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సి ఉంది. వైద్యకళాశాల నిర్మాణ పనులు గత నెల నాటికి రూ.70 కోట్ల విలువైన పనులు జరిగాయి. కానీ రూ.20 కోట్ల వరకు మాత్రమే బిల్లులు చెల్లింపులు జరిగాయి. చేసిన పనులకు సంబంధించి ఇంకా రూ.50 కోట్ల బిల్లులు రావాల్సి ఉంది. రాష్ట్రంలో ప్రభుత్వం మారడం చేసిన పనులకు సంబంధించి బిల్లులు నిలిచిపోవడం, ఇప్పట్లో సదరు బిల్లులు విడుదలయ్యే అవకాశం లేకపోవడంతో మేఘా నిర్మాణ సంస్థ వైద్య కళాశాల నిర్మాణ పనులను నిలిపివేయడం జరిగింది. ఇప్పటికే ఇక్కడ ఉన్న కార్మికులు, ఉద్యోగులు వెళ్లిపోయారు. నిర్మాణ పనుల కోసం తెచ్చిన యంత్రాలను కూడా సంస్థ ఇక్కడి నుంచి తరలించింది. ప్రస్తుతం నిర్మాణ స్థలంలో కాపలాదారు తప్ప ఎవరూ లేరు. ఇటీవల ఈ విషయమై సమీక్ష చేసిన కలెక్టర్ జె.వెంకట మురళి పనులు నిలిచిపోయిన విషయమై స్పష్టమైన నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ విషయమై సమగ్ర నివేదిక తయారుచేసి.. రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలన్నారు. ఈ నేపథ్యంలో కొత్త ప్రభుత్వం, జిల్లా మంత్రులు సమీక్ష జరిపి.. త్వరితంగా జిల్లా వైద్యశాల అందుబాటులోకి వచ్చేలా పనులపై సమీక్ష జరిపి.. నిర్మాణాలు కొనసాగేందుకు నిధులు విడుదల చేయాల్సి ఉంది.

'తల్లికి వందనం'పై తప్పుడు ప్రచారం సిగ్గుచేటు

(మొదటిపేజీ తరువాయి)

చేశామన్నారు. వైసీపీ హయాంలో 99 శాతం ఫించన్ల పంపిణీకి వారం రోజులు పట్టేదన్నారు. త్వరలో అన్న క్యాంటీన్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజాకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. పనిచేసే ప్రభుత్వంపై విమర్శలు సరికాదన్నారు. ఆగస్టు నెలాఖరుకి పాకల గ్రామంలో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం కూడా చేస్తామన్నారు. కష్ణా జలాల నుంచి తాగునీరు తీసుకొచ్చి పాకల గ్రామంలో ఇంటింటికీ ఇచ్చే బాధ్యత తీసుకుంటామన్నారు. పాకలలో గత తెలుగుదేశం ప్రభుత్వంలో బీచ్ అభివృద్ధి చేశామని, ఆ బీచ్‌ని అప్పుడు వైసీపీ ఐదు సంవత్సరాలు నాశనం చేసిందని చెప్పారు. దానిని కూడా అభివద్ధి చేసేందుకు నిధులు ఇస్తామన్నారు. టూరిజం ద్వారా రూ.నాలుగు కోట్లతో రెస్టారెంట్ నిర్మాణం చేస్తే దానిని కూడా నాశనం చేశారని గుర్తు చేశారు. దాని అభివృద్ధికి కూడా టూరిజం ద్వారా నిధులు తీసుకొస్తానని హామీ ఇచ్చారు. అనంతరం చెల్లెమ్మ గారి పట్టపు పాలెం వెళ్లి అక్కడ జనంతో మాట్లాడారు. మత్స్యకారులని ఇబ్బంది పెడుతున్న సోనాబోట్లపై త్వరలో మత్స్య శాఖ మంత్రితో మాట్లాడతామన్నారు. త్వరలోనే మత్స్యకార భరోసా ఇచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అక్కడ పాఠశాలలను సందర్శించారు. నాడు-నేడు అని చెప్పి గత ప్రభుత్వం పాఠశాలను అభివృద్ధి చేయలేదని, మండల పరిషత్ నిధుల నుంచి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఊళ్లపాలెం గ్రామానికి వెళ్లి అక్కడ మత్స్యకారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. సిమెంట్ రోడ్ల నిర్మాణం త్వరలో చేపడతానని హామీ ఇచ్చారు. అనంతరం శింగరాయకొండ గ్రామ పంచాయతీలోని సుందర్ నగర్‌లో ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడి పాఠశాలను సందర్శించి చిన్నారులతో మంత్రి ముచ్చటించారు. గతంలో పాఠశాల లేక ఇక్కడ నుంచి దూరప్రాంతం వెళ్లి చదువుకున్నామని. కొంతమందిని బడి మానేసి ఉన్నామని, ఇక్కడ బడి పెట్టినందుకు చిన్నారులు మంత్రికి కతజ్ఞతలు తెలిపారు. ఈ పాఠశాలను అన్ని విధాలుగా అభివద్ధి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీవో సుబ్బారెడ్డి, ఎండిఓ నగేష్‌కుమారి, తహశీల్దార్ తన్నీరు వెంకటేశ్వర్లు, పాకల సర్పంచ్ సైతం చంద్రశేఖర్, బత్తుల రాజగోపాల్‌రెడ్డి, కన్నా శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.

పారిశ్రామికవాడలో 'రియల్' వ్యాపారం.!

(మొదటిపేజీ తరువాయి)

వచ్చిన వెంటనే ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఈ పారిశ్రామికవాడను 100 ఎకరాలలో అభివద్ధి చేశారు. అప్పట్లో ఎకరా రూ.2 లక్షలా 25 వేలకు కొనుగోలు చేసుకోవడం జరిగింది. ఆ తర్వాత వరుస క్రమంలో పెరుగుతూ వచ్చింది. ప్రభుత్వం అప్పటి ధరల ప్రకారం రెండు లక్షలు నుంచి చివరిగా రూ.30 లక్షల వరకు ప్రభుత్వం ఎకరా స్థలాన్ని అమ్మకాలు చేసుకుంటూ ముందుకు సాగింది. అప్పటి అమ్మకాల్లో స్పష్టంగా ఇండస్ట్రియల్ ఏరియాలో ఫ్యాక్టరీలను నెలకొల్పి ఉపాధి కల్పించాలని నిబంధనలు స్పష్టంగా ఉంటాయి. అయితే అప్పట్లో పది గ్రానైట్ కంపెనీలు పెట్టగా ప్రస్తుతం మూడు ఫ్యాక్టరీలు మాత్రమే కొనసాగుతున్నాయి. ఫ్యాక్టరీలు మొత్తం మూత వేసి తాళాలు వేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ ఫ్యాక్టరీలో పని చేసేందుకు ఒరిస్సా ప్రాంతాల నుంచి కూడా వచ్చి ఇక్కడ ఉండి పనిచేసే వాళు వీళ్లంతా తిరిగి వెళ్లిపోవడం కూడా జరిగింది. గతంలో అశోక లేలాండ్ లాంటి కంపెనీలు ఇక్కడ స్థలాలు తీసుకొని కంపెనీలను నెలకొల్పాయి. ప్రస్తుతం వాటి పరిస్థితి కూడా మూతస్థాయికే వెళ్లిపోయాయి. పూర్తిస్థాయిలో వసతులు లేనందువలన ఇలా జరిగిందని కొందరు చెబుతుండగా.. మరికొందరు మాత్రం అమ్మకాలు, కొనుగోళ్లు చేసుకునే రియల్‌ఎస్టేట్ వ్యాపారంగా పారిశ్రామిక వాడ సాగుతుందని చెబుతున్నారు. ప్రస్తుతం మూడు గ్రానైట్ ఫ్యాక్టరీలు, ఐదు సిమెంట్ రాళ్ల ఇండస్ట్రీస్ అక్కడ ఉన్నాయి. ఐస్ ఫ్యాక్టరీ ఒకటి, రే బటన్ ఫ్యాక్టరీలు రెండు, పొగాకు గోడౌన్లు రెండు, ఒక తాళ్ల ఫ్యాక్టరీతో పాటు సీసాల ఫ్యాక్టరీ ఒకటి కొనసాగుతోంది. ఇలా ఒక 50 ఫ్యాక్టరీలు మాత్రమే ఇక్కడ తూతూమంత్రంగా సాగుతున్నాయి. 100 ఎకరాల ఈ పారిశ్రామిక వాడలో 150కు పైగా ఫ్యాక్టరీలు నెలకొల్పి ఉపాధి చూపించాల్సిన అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కానీ 50 మాత్రమే కొనసాగుతున్నాయి. మిగతావి మొత్తం ఫ్యాక్టరీ స్థలాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం పారిశ్రామికవాడ జాతీయ రహదారికి దగ్గరగా అన్ని వసతులు ఉన్నప్పటికీ ఫ్యాక్టరీలు నెలకొల్పటంలో అటు ప్రభుత్వాలు వైఫల్యం చెందాయి. ప్రస్తుతం రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మారిపోవడం వల్ల పారిశ్రామికవాడలో ఒక ఎకరా కోటి రూపాయలకు పైగా ఉండటంతో అమ్మకాళ్లు, కొనుగోళ్లకే ప్రాధాన్యత ఎక్కువ ఇస్తున్నారు. కొంతమంది కొనుగోలు చేసుకుని నేటికీ అక్కడ ఒక్క రాయి పెట్టిన ఘటనలు కూడా లేవు. ఇలా పారిశ్రామిక వాడంతా ప్రస్తుతం రియల్‌ఎస్టేట్ వ్యాపారంతో ముడిపెట్టుకొని సాగుతోంది. ఉపాధి కల్పిస్తామని చెప్పి స్థలాలు తక్కువ ధరకే కొనుగోలు చేసిన యాజమానులు అందరూ ఆ భూములను అమ్మకాలు, కొనుగోలు చేసుకుని వదిలివేయడంతో కొంతమంది తక్కువ ధరకి అమ్మకాలు చేసుకొని వాటికి గేట్లు పెట్టుకొని.. వదిలేశారు. కూటమి ప్రభుత్వం పారిశ్రామిక వాడపై దష్టి పెట్టి నిజమైన వ్యక్తులకు తక్కువ ధరకే భూములు ఇచ్చి.. ఫ్యాక్టరీలను నెలకొల్పి ఉపాధి చూపించాలని స్థానికులు కోరుతున్నారు.

దగ్ధమైన దుకాణం

కూల్‌డ్రింక్ షాపు దగ్ధం

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్

ప్రమాదవశాత్తు గ్యాస్ లీక్ అయి టీ అండ్ కూల్ డ్రింక్ షాప్ దగ్ధమైన సంఘటన మండల కేంద్రమైన సిఎస్ పురంలో గురువారం వేకువ జామున జరిగింది. సిఎస్ పురంనకు చెందిన పాలిసెట్టి సూర్యనారాయణ డిజిపేట రోడ్డులో టీ అండ్ కూల్ డ్రింక్ షాపు నిర్వహిస్తున్నాడు. ఎప్పట్లాగే గురువారం ఉదయం ఐదు గంటల ప్రాంతంలో టీ కాచేందుకు గ్యాస్ స్టవ్ వెలిగించాడు. స్టవ్ వెలిగించిన వెంటనే గ్యాస్ పైప్ లీకేజీ వచ్చి స్టవ్ ప్రాంతంలో పైపు ఊడిపోయింది. దీంతో ఒక్కసారిగా షాపులోకి మంటలు వ్యాపించాయి. భయభ్రాంతులకు గురైన సత్యనారాయణ వెంటనే బయటకు పరిగెత్తి ప్రాణాలు దక్కించుకున్నాడు. మంటల కారణంగా సిలిండర్ పేలుతుందేమోనని భయపడిన పరిసర ప్రాంత ప్రజలు అటువైపుకు వెళ్లడానికి సాహసించలేదు. సిలిండర్‌లోని గ్యాస్ మొత్తం అయిపోయిన తరువాత మంటలను అదుపు చేశారు. అప్పటికే షాపులో ఉన్న ఫ్రిజ్, కూల్‌డ్రింక్, బిస్కెట్స్, తినుబండారాలు దాదాపు రెండు లక్షలు విలువచేసే సామగ్రి అగ్నికి ఆహుతైపోయింది. జీవనాధారమైన షాపు దగ్ధం కావడంతో యజమాని సూర్యనారాయణ ఆవేదన చెందుతున్నారు. అధికారులు స్పందించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

జెసిబి, ట్రాక్టరు స్వాధీనం

ప్రజాశక్తి - మద్దిపాడు

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టరు, జెసిబిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. మండల పరిధిలోని కొలచనకోట సమీపంలో గుండ్లకమ్మ నది వద్ద ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో పోలీసు, రెవిన్యూ అధికారులు దాడులు చేశారు. ఇసుక తరలించడానికి సిద్ధంగా ఉన్న ఒక జెసిబిని, రెండు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు.

నేర నియంత్రణకు ప్రజలు సహకరించాలి

గిద్దలూరు సిఐ సోమయ్య

ప్రజాశక్తి - గిద్దలూరు రూరల్

మాట్లాడుతున్న సిఐ సోమయ్య

నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలని గిద్దలూరు సిఐ సోమయ్య అన్నారు. గిద్దలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి నేటితో ఆరు నెలలు పూర్తి అయిన సందర్భంగా ప్రజాశక్తి ప్రతినిధితో మాట్లాడారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం గిద్దలూరు పోలీసులు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గత మే నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గిద్దలూరు ప్రాంతంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజల సహకారంతో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. గిద్దలూరు తహసీల్దారు, మున్సిపల్ కమిషనర్, అధికారుల సమన్వయంతో ఎన్నికలు సజావుగా జరగడానికి దోహదపడినట్లు గుర్తు చేశారు. అస్తవ్యస్తంగా ఉన్న ట్రాఫిక్ సమస్యను కొంతమేర చక్కబెట్టడం జరిగిందన్నారు. వచ్చిన ప్రతి అర్జీని వెంటనే పరిశీలించి, పరిష్కార దిశగా ప్రయత్నాలు వేగవంతం చేస్తున్నామన్నారు. ఎక్కువగా వస్తున్న ప్రాపర్టీ కేసులపై బృందాలుగా ఏర్పడి సంబంధిత ప్రభుత్వ శాఖ అధికారుల సహకారంతో ఎప్పటికప్పుడు కేసులను ఛేదిస్తున్నామన్నారు. ప్రత్యేక టీములుగా ఏర్పడి దొంగ తనాలపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాలను అనుసరిస్తూ ఫ్రెండ్లీ పోలీసులుగా ప్రజలు గుర్తుంచుకునే పని చేస్తామని సిఐ వైవి సోమయ్య అన్నారు.

పోస్టల్ బాధితులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి - నగరం

మండలంలోని సిరిపూడి పోస్టల్ బాధితుల పోరాట కమిటీ సమావేశం సిరిపూడి సచివాలయం వద్ద నిర్వహించారు. సిరిపూడి పోస్ట్ ఆఫీస్ వద్దకి విచారణ నిమిత్తం వచ్చిన నగరం ఎస్ఐకి బాధితులు తమకు న్యాయం చేయాలని కోరారు. మోసం చేసి కోర్టులో లొంగిపోయిన పోస్టల్ ఉద్యోగి ఒడుగు గోపి, మనోజ్ వర్మ నిందితుడిని పోలీస్ కస్టడీకి తీసుకుని తాము జమచేసుకున్న డబ్బులు ఇప్పించాలని బాధితుల పోరాట కమిటీ కోరారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, సిరిపూడి పోస్టల్ బాధితుల పోరాట కమిటీ గౌరవాధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ గత పదేళ్ల నుంచి ఎంతో నమ్మించి ఇక్కడ విధులు నిర్వహించిన పోస్టల్ ఉద్యోగి ఒడుగు గోపి మనోజ్ వర్మ ఖాతాదారుల డబ్బులు జమ చేయకుండా సుమారు

పోస్టల్ బాధితులకు న్యాయం చేయాలని ఆందోళన

రూ.60లక్షలపైగా మోసం చేసి నిన్న కోర్టు ముందు హాజరయ్యారు. పేదలు కష్టపడి దాచుకొంటున్న డబ్బులు మరో ఉద్యోగి ఈ తరహాలో ఎక్కడా మోసం చేయకుండా పోస్టల్ ఉద్యోగి ఒడుగు మనోజ్ గోపి వర్మను పోలీస్ అదుపులోకి తీసుకుని వాస్తవాలు బయటకు తీసుకొచ్చి అతని ద్వారా బాధితులు డబ్బులను వెనక్కి ఇప్పించాలని కోరారు. చట్టపరంగా అతన్ని శిక్షించాలని కోరారు. ఆ రకంగా పోలీసు యంత్రాంగం, న్యాయ స్థానాలు, కలెక్టర్ ఇతర అధికార యంత్రాంగం పూనుకోవాలని డిమాండ్ చేశారు. సిరిపూడి పోస్టల్ బాధ్యతకు న్యాయం జరిగేంత వరకు పోస్టల్ బాధితుల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగిస్తామని అన్నారు. ఈ సమస్యను స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ, స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు వినతి పత్రం అందజేసి సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేయాలని పోస్టల్ బాధితుల పోరాట కమిటీ సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నగరం కార్యదర్శి కొప్పుల గోపి, పోస్టల్ బాధితుల పోరాట కమిటీ సభ్యులు గోపి, కోటేశ్వరరావు, మల్లేశ్వరి, జ్యోతి, అంజలి పాల్గొన్నారు.

విరాళాలు సేకరిస్తున్న సిపిఎం సభ్యులు

కేరళ వరద బాధితులకు విరాళాల సేకరణ

ప్రజాశక్తి - మేదరమెట్ల

ఇటీవల కేరళలో సంభవించిన తుఫాన్‌కు కొండ చర్యలు విరిగిపడి ఎందరో మృతి చెందటం, ఇల్లు కూలిపోయిన వరద బాధితులకు సహాయార్థం మండలంలోని రావినూతల గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో సిపిఎం సభ్యులు డి మాణిక్యరావు, వై రవీంద్రబాబు, బి దశరథ పాల్గొన్నారు.

టాపీ యూనియన్ అధ్యక్షునిగా ఎన్నికైన పాపారావు

టాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షునిగా పాపారావు

ప్రజాశక్తి - చీరాల

చీరాల తాలూకా టాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా మారుబోయిన పాపారావు మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యూనియన్ ఎన్నికలు గురువారం నిర్వహించారు. పాపారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యక్షుని పదవీ కాలం రెండేళ్లు ఉంటుందని అన్నారు. ఇప్పటివరకు తనను 8సార్లు అధ్యక్షుడిగా ఎన్నుకున్నారని తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాని యూనియన్ అభివృద్ధికి మరింతగా కృషి చేస్తానని అన్నారు. త్వరలో మిగతా కార్యవర్గాన్ని ప్రకటిస్తామని అన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడిని పలువురు యూనియన్ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో బుడంగుంట్ల సుబ్బారావు, మారిన జాలిరెడ్డి, మిరియాల రామారావు, తులం నాగేశ్వరరావు, సాని కొండయ్య పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ ఇందిర ప్రియదర్శిని

విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - వేమూరు

చుండూరు అంబేద్కర్ నగర్‌లోని సాంఘిక సంక్షేమ పాఠశాల, కళాశాల్లో స్థానిక పిహెచ్‌సి డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఝాన్సీరాణి, వైద్య సిబ్బంది గురువారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. పాఠశాల్లోని విద్యార్థులు అందరికీ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, వివిధ రకాల విష జ్వరాలు కలిగించే దోమలు వాటి నివారణ, చికిత్స విధానంపై అవగాహన కల్పించారు. వివిధ రకాలైన అంటువ్యాధులు నివారణ గురించి వివరించారు. అవసరం విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, హెచ్‌డి రాజకుమారి, ఎఎన్ఎం బ్యూలా, జ్యోతి, ఆశా కార్యకర్తలు సునీత, కోటేశ్వరమ్మ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చిరుద్యోగులపై రాజకీయ వేధింపులు ఆపాలి

- 5న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా జయప్రదం చేయాలి
- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మజుందర్

ప్రజాశక్తి - చీరాల

చిరు ఉద్యోగులపై రాజకీయ వేధింపులు ఆపాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందర్ అన్నారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో చిరుద్యోగుల సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో వెలుగు విఒఎల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రేఖ ఎలిజబెత్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో టిడిపి నూతనంగా అధికారం చేపట్టాక రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న చిరు ఉద్యోగులైన విఒఎ, ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్‌వాడీ, మిడే మీల్స్, ఆశా వర్కర్లపై రాజకీయ వేధింపులు తీవ్రమైనాయని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని జిల్లాలో సుమారు 300మందికిపైగా యానిమెటర్స్, 400మంది మిడే మిల్స్ వర్కర్స్, 500పైగా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లను ఈపాటికే టిడిపి నాయకులు తొలగించారని అన్నారు. అంగన్‌వాడీలు, ఆశాలపై రాజకీయ వేధింపులతో కార్య కర్తలను మనోవేదనకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రాజెక్టులోని కేశవరపాడులో అధికార టిడిపి నాయకుల ఒత్తిళ్లకు తట్టుకోలేక అంగన్‌వాడీ కార్యకర్త, వర్కర్లు రాజీనామా చేశారని అన్నారు. భట్టిప్రోలు మండలంలో

సమావేశంలో అంగనవాడీ జిల్లా కార్యదర్శి రేఖ ఎలిజిబెత్

అక్కడ నాయకులు అంగన్‌వాడీ కార్యకర్తలను వేధిస్తున్నారని అన్నారు. గత కొన్నేళ్లుగా విధులు నిర్వహిస్తున్న స్కీం వర్కర్లను రాజకీయ వేధింపులకు గురిచేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న వారు బాధ్యత తన విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో చిరుద్యోగుల సమస్యలన్నింటి పరిష్కారం కోరుతూ కలెక్టర్ కార్యాలయం వద్ద ఈనెల 5న సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కోశాధికారి జె జ్యోతి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం వసంతరావు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ చేసిన జడ్జిని సన్మానిస్తున్న దృశ్యం

న్యాయమూర్తికి ఘన సన్మానం

ప్రజాశక్తి - బాపట్ల

ఆరవ అదనపు జిల్లా జడ్జి కెపి బాలాజీ ఉద్యోగ విరమణ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగ విరమణ సన్మాన సభ గురువారం నిర్వహించారు. సభకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విన్నకోట సత్య ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా పలువు న్యాయవాదులు మాట్లాడుతూ అనేక కేసులు విచారించి కక్షి దారులకు చట్టపరంగా న్యాయం అందేలా కృషి చేశారని అన్నారు. ఉద్యోగ విరమణ చేస్తున్న న్యాయమూర్తి కెపి బాలాజీ మాట్లాడుతూ బార్ అసోసియేషన్ సభ్యులు త్వరితగతిన కేసు విచారించే దానికి సహకరించినందుకు ధన్యవాదంలు తెలిపారు. సభలో న్యాయవాదులు జెడ్ భాషా, ఎన్ నరసింహారావు, ఆర్ వెంకటేశ్వర్లు, డి భాస్కర్, కె అవినాష్, కె రవిబాబు, ఎం శ్యామలాదేవి, జివిస్ నాగ మోహిని, కె నాగలక్ష్మి, స్టాలిన్, కమల్‌కుమార్, సతీష్‌రాజా, ఎం సాంబశివరావు, వీరశేఖరరావు, లేళ్ల శ్రీను పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని పందిళ్లపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో 10వ తరగతి చదువుతున్న 25మంది పేద విద్యార్థినీ, విద్యార్థులకు స్టడీమెటీరియల్ పాఠశాల్లోని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఉమ్మిటి వేణుగోపాలరావు రూ.8వేల విలువైన స్టడీమెటీరియల్ హెచ్ఎం ఎం శేఖరరావు చేతుల మీదుగా గురువారం ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ స్టడీ మెటీరియల్‌ను విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకుని 100కి 100 మార్కులు సాధించాలని కోరారు. లలితా పరమేశ్వరి, నాగరాజు, శివ శంకర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

పర్యటకులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ శివకుమార్

తీరంలో అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - చీరాల

సముద్ర స్నానాలకు వచ్చే పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని, అలల తాకిడికి గురికాకుండా నిర్ణయించి జెండాలు ఏర్పాటు చేసిన ప్రదేశాల్లోనే సముద్ర స్నానాలు చేయాలని ఈపురిపాలెం ఎస్ఐ శివకుమార్ సూచించారు. తీర ప్రాంతంలో ఆయన గురువారం పర్యటించారు. పర్యాటకులకు తీరంలో జరుగుతున్న ప్రమాదాలపై అవగాహన కల్పించారు. లోతుల్లో మునగకుండా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. సముద్రంలో గుంతలు ఉన్నాయని, ఇటీవల అలల తాకిడికి తలెత్తిన వివిధ ఘటనల గురించి వారికి అవగాహనా కల్పించారు. అత్యుత్సాహానికి పోయి ప్రమాదానికి గురి కావద్దని సూచించారు. పిల్లల్ని లోతులకు వెళ్లకుండా పర్యవేక్షించాలని చెప్పారు. పర్యటకులు పోలీసుల సూచనలు పాటిస్తూ సహకరించాలని కోరారు.

అధ్యాపకులు కలాంకు డాక్టరేట్

ప్రజాశక్తి - బాపట్ల

స్థానిక ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల కామర్స్ అధ్యాపకుడు షేక్ అబ్దుల్ కలాంకు ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం పీహెచ్‌డి డిగ్రీని ప్రదానం చేసింది. గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని చేనేత కార్మికుల జీవన స్థితిగతులపై ఆయన సమర్పించిన సిద్ధాంత వ్యాసానికి డాక్టరేటు డిగ్రీని ప్రకటించారు. ఆర్ట్స్ కళాశాల విశ్రాంత కామర్స్ రీడర్ డాక్టర్ పిసి సాయిబాబు పర్యవేక్షణలో ఆయన ఈ పరిశోధన చేశారు. కలాంకు డాక్టరేట్ డిగ్రీ సర్టిఫికేట్‌ను బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు గురువారం అందించారు. ఆర్ట్స్ కాలేజీ ద్వారా డాక్టరేట్ డిగ్రీలు అందజేయడం గర్వంగా ఉందన్నారు. కలాంకు డాక్టరేట్ డిగ్రీ లభించడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ రమణారావు, అధ్యాపకులు అభినందనలు తెలిపారు. డాక్టర్ సాయిబాబు

కలాంకు డాక్టరేట్ ఇస్తున్న ఎం శ్రీనివాసరావు

ఇప్పటివరకు 9డాక్టరేట్లను అందించారని తెలిపారు. ఒక డిగ్రీ కళాశాలైన ఆర్ట్స్ కాలేజీ ద్వారా డాక్టరేట్లు అందించడం ఇదే ప్రథమమని అన్నారు. జమ్ములపాలెంకు చెందిన కలాం ఆర్ట్స్ కాలేజీ పూర్వ విద్యార్థి కూడ కావడం విశేషమని తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని

అంగన్‌వాడీల ధర్నా

ప్రజాశక్తి - వెలిగండ్ల

అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రాయళ్ల మాలకొండయ్య కోరారు. అంగన్‌వాడీలకు వేతనాల పెంపు, గ్రాడ్యుటీ అమలు, మినీ సెంటర్లను మెయిన్ కేంద్రాలుగా మార్పు చేయాలని కోరుతూ స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాలకొండయ్య మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు చిన్నపిల్లలకు అంగన్‌వాడీలు అనేక సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. దీంతో వారిపై పనిభారం పెరిగిందన్నారు. పనిభారంగా అనుగుణంగా వేతనాలు పెరగలేదన్నారు. గత ప్రభుత్వం హయాంలో 42 రోజుల పాటు తీవ్ర నిర్బంధాన్ని ఎస్మా లాంటి చట్టాలను ఎదిరించి అంగన్‌వాడీలు సుదీర్ఘ సమ్మె చేసినట్లు తెలిపారు. అనివార్యంగా ప్రభుత్వం కొన్ని జీవోలు ఇచ్చిన ప్రధాన సమస్యలను పరిష్కరించలేదన్నారు. గత ప్రభుత్వం జులై వేతనాలు పెంచుతామని మినిట్స్ కాపీ ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలన్నారు. కనీస వేతనం నెలకు రూ. 26,000 ఇవ్వాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుయేట్ అమలు చేయాలన్నారు. మినీ సెంటర్లను మెయిన్ కేంద్రాలుగా మార్పుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు ఎక్కంటి రాధమ్మ, అన్నెబోయిన పెద్దక్క, ముక్కు వెంకట శ్రీలక్ష్మి, రెడ్డెం తిరుపతమ్మ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాయళ్ల మాలకొండయ్య

మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

ప్రజాశక్తి- కురిచేడు

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పేద మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు అందజేశారు. ప్రభుత్వ పాఠశాల్లో చదివి 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేశారు. బి. శివపార్వతి, నక్క వెంకట రమణ, బి. భ్రమరాంబకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఎంపిపి. పాఠశాల బోధనంపాడు (ఎస్‌సి) పాఠశాలకు బీరువా, ఎంపిపిఎస్ పాత కల్లూరు పాఠశాలకు అలమరలు, కురిచేడులోని ఉర్దూ పాఠశాలకు కుర్చీలు పంపిణీ చేశారు. అదేవిధంగా కురిచేడు లోని శ్రీ రాఘవేంద్ర, ఎస్‌విఎన్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. 2023-2024 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన బోధనంపాడు జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థిని సాయి ప్రసన్నకు రూ.5000, కురిచేడులోని వైఆర్‌జడ్‌పి పాఠశాల విద్యార్థినిక వై. మల్లికకు రూ. 3,000 , బోధనంపాడు జడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థి వెంకట గణేశ్‌కు రూ. 1000, వైఆర్‌జడ్‌పి పాఠశాల విద్యార్థులు దేవరాజు, జి.నరేంద్రకుమార్‌కు ఒక్కొక్కరికి రూ. 1000 చొప్పున నగదును అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వై. సీతారామయ్య, ఎంఇఒ ఆర్.వస్త్రాం నాయక్, లయన్స్ క్లబ్ ఆర్‌సి రామాంజనేయులు, జోన్ చైర్మన్ జెబి. రామారావు, లయన్స్‌క్లబ్ కురిచేడు అధ్యక్షుడు రమణారావు, కార్యదర్శి కె. రామకృష్ణ సభ్యులు నాగరాజు, రహంతుల్లా, మేరువ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

మాట్లాడుతున్న ఆర్‌డిఒ జాన్ ఇర్విన్

క్రమశిక్షణతో చదవాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి -కనిగిరి

విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆర్‌డిఒ పాలపర్తి జాన్ ఇర్విన్ తెలిపారు. కనిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న ప్రిన్సిపల్ పి.రమణారెడ్డి అధ్యక్షతన గురువారం ఉచితం పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ జాన్ ఇర్విన్ మాట్లాడుతూ లక్ష్యం లేని చదువు వెలుతురు లేని చీకటి లాంటిదన్నారు.కాంపిటేటివ్ పరీక్షలకు ఓ లక్ష్యాన్ని ఏర్పరచుకొని చదవాలన్నారు. కెరీర్ గైడెన్స్ పట్ల సరైన అవగాహన కోసం కావాల్సిన సలహాలు సూచనలు తాను వ్యక్తిగతంగా చేస్తానన్నారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసం పెంపొందించుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు నారాయణరెడ్డి, సంజీవ్, టిడిపి నాయకులు వివిఆర్.మనోహర్ రావు ,రాచమల్లు శ్రీనివాస్ రెడ్డి ,తమ్మినేని శ్రీనివాసరెడ్డి ,ఫిరోజ్ , టి.వెంకట్ రెడ్డి చింతలపూడి తిరుపాలు ,రిజ్వాన్ పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వారితో మంత్రి స్వామి

వార్డు మెంబర్లు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలం కె.ఉప్పలపాడు పంచాయితీకి చెందిన నలుగురు వార్డు మెంబర్లు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి గృహంలో వార్డు మెంబర్లు కొమరగిరి సీనమ్మ, లక్ష్మి, బెన్నీ. దావులూరి చిన్న టిడిపిలో చేరారు.మంత్రి స్వామి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కె.ఉప్పలపాడు గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఉచిత వైద్య సేవలు

డాక్టర్ చాపల వంశీకృష్ణ

ప్రజాశక్తి- ఒంగోలుకలెక్టరేట్

తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఒంగోలులోని గుంటూరు రోడ్డునున్న శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో వారం రోజుల పాటు ప్రసూతి మరియు చిన్న పిల్లల విభాగంలో ఉచిత వైద్యసేవలు అందించ నునట్లు హాస్పిటల్ అధినేత డాక్టర్ చాపల వంశీ కృష్ణ తెలిపారు. ప్రసూతి విభాగంగలో గర్భకోశ, ప్రసూతి సీనియ్ వైద్య నిపుణులు, హైరిస్క్ ప్రెగ్నెన్సీ స్పెషలిస్ట్ డాక్టర్ చాపల శాంత కుమారి, పురిటి బిడ్డలు, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కుట్టుబోయిన వెంకటేష్ వైద్యసేవలు అందిస్తారని ఆయన తెలిపారు. ఆగస్ట్ 1 నుంచి 7 వరకూ ఓపీ ఉచితమని తెలిపారు. పరీక్షలు, వైద్య సేవలు, కాన్పులు, ఆపరేషన్లు రాయితీపై చేయనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డాక్టర్ వంశీ కృష్ణ తెలిపారు. పూర్తి వివరాల కోసం హెల్ప్ లైన్ నంబర్ 8184 82 82 82 సంప్రదించాలన్నారు.

'చిర్లంచెర్ల'కు ఉద్వాసన తప్పదా...!

- ఏకమైన వైసిపి మెజార్టీ కౌన్సిలర్లు
- చైర్మన్ రేసులో డాక్టర్ కనకదుర్గ
- తెరపైకి వచ్చిన 'కశ్శెట్టి'

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపల్ చైర్మన్ పీఠం వ్యవహారం ముదురుతోంది. చైర్మన్‌గా చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ట కొనసాగేందుకు స్వపక్ష కౌన్సిలర్లు మెజార్టీగా అంగీకరించడం లేదు. చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణకు ఉద్వాసన పలకాల్సిందేనని కౌన్సిలర్లు గట్టి ప్రయత్నాల్లో ఉన్నారు. గత బుధవారం జరగాల్సిన కౌన్సిల్ సమావేశంలో వైసిపి కౌన్సిలర్లు ఒక్కరు మినహా ఏ ఒక్కరూ పాల్గొనక పోవడం గమనార్హం. దీంతో కోరం లేక సమావేశం వాయిదా పడింది.

మార్కాపురం మున్సిపాలిటీలో 35 వార్డుల్లో వైసిపి కౌన్సిలర్లు 30 మంది ఉన్నారు. వారిలో 23వ వార్డు కౌన్సిలర్ దూదేకుల ప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వైసిపికి చైర్మన్ చిర్లంచెర్లతో సహా 29 మంది కౌన్సిలర్లు ఉన్నారు. టిడిపికి ఐదుగురు కౌన్సిలర్లు ఉన్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో వైసిపిలో చైర్మన్ సీటు కోసం పోటీ సాగింది. చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణతో పాటు డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ పోటీ పడ్డారు. అప్పటి ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి వారిద్దరి మధ్య సయోధ్య కుదర్చడం జరిగింది. చెరి సగం పదవీ కాలంతో సరేననిపించారు. ఎన్నికల్లోనూ ఖర్చును వారిద్దరే భరించారు. ముందుగా చైర్మన్ పదవిలో చిర్లంచెర్ల... ఆ తరువాత కాలంలో డాక్టర్ కనకదుర్గకు అవకాశం ఇవ్వాలని అప్పట్లో నిర్ణయం జరిగింది. అప్పటి ఒప్పంద కాలం దగ్గరపడింది. డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ అప్పట్లో చెప్పిన విధంగా తనకు అవకాశం కల్పించాలని కోరుతోంది. అప్పట్లో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి చైర్మన్ పంచాయతీలో ఉన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మార్కాపురం, గిద్దలూరు అభ్యర్థులుగా నాగార్జునరెడ్డి, అన్నా రాంబాబులను అటుఇటుగా మార్చారు. దీంతో మార్కాపురంలో అన్నా రాంబాబు పోటీ చేయగా... గిద్దలూరు నుంచి కుందురు నాగార్జునరెడ్డి పోటీ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో చైర్మన్ పదవీ కాలం పంచాయతీ అన్నా రాంబాబు పంచకు చేరింది. ఎన్నికల అనంతరం డాక్టర్ కనకదుర్గమ్మకు అవకాశం ఇవ్వాలని రాంబాబు కూడా సూచించారు. చిర్లంచెర్లకు అదే మాట చెప్పారు. ఒప్పందం ప్రకారం సహకరించాల్సిందేనిని చెప్పడం జరిగింది.

మున్సిపల్ కార్యాలయం

గతంలో కుదుర్చుకున్న ఒప్పందానికి చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ అంగీకరించేలా లేరని తెలిసింది. వైసిపి కౌన్సిలర్లలో చిర్లంచెర్ల చైర్మన్‌గా కొనసాగడాన్ని కూడా అంగీకరించేలా కనిపించడం లేదు. కౌన్సిలర్లు మాత్రం తాము కౌన్సిల్ సమావేశాలకు రాబోమని హెచ్చరిస్తున్నారు. మొన్న జరిగిన కౌన్సిల్‌కు డుమ్మా కొట్టిన విధంగా వచ్చే కౌన్సిల్‌కు కూడా డుమ్మా కొట్టే అవకాశం లేకపోలేదని కొందరు కౌన్సిలర్లు అంటున్నారు. చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ స్వయంగా రాజీనామా చేస్తే తప్ప అవిశ్వాసం ఇప్పట్లో పేట్టేవీలు లేదు. నాలుగు సంవత్సరాల వరకు వేచి చూడాల్సిందే. చైర్మన్ పీఠం పంచాయతీ ఒకటి రెండు రోజుల్లో వైసిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు వద్దకు చేరనున్నట్లు తెలిసింది.

తెరపైకి వచ్చిన 'కశ్శెట్టి'..

మార్కాపురం మున్సిపల్ చైర్మన్ పీఠం చిర్లంచెర్ల తరువాత డాక్టర్ కనకదుర్గకు అనుకున్నారు. ఇప్పుడు తాజాగా 27వ వార్డు కౌన్సిలర్ కశ్శెట్టి నగేష్‌కుమార్ పేరు తెరపైకి వచ్చింది. చిర్లంచెర్ల ఆర్యవైశ్య సామాజిక వర్గం కావడంతో అదే సామాజిక వర్గానికి చైర్మన్ పదవిలో అవకాశం కల్పిస్తారనే ప్రచారం జరుగుతోంది. ఎన్నికల్లో డాక్టర్ కనకదుర్గ చేసిన ఖర్చును కూడా నగేష్‌తో ఇప్పిస్తారని తెలుస్తోంది. అందుకు డాక్టర్ కనకదుర్గ అంగీకరిస్తారో లేదో చూడాలి. మార్కా'పుర' పంచాయతీ ఎలా మలుపు తిరుగుతుందో వేచి చూడాలి మరి.!

పెన్షన్లు పంపిణీ చేస్తున్న నరేంద్రవర్మ

అనర్హుల పెన్షన్లు తొలగిస్తున్నాం

ప్రజాశక్తి - బాపట్ల

అర్హత లేని పెన్షన్లు తొలగిస్తున్నామని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మండలంలోని పూండ్ల గ్రామంలో ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనర్హుల పెన్షన్లను తొలగించేందుకు అధికారులతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని అన్నారు. వృద్ధులు, వితంతులు, వికలాంగులను ఆదుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్లను అన్నీ సౌకర్యాలు ఉన్న అనర్హులు అన్యాక్రాంతంగా పొందుతున్న వారిపేర్లు తొలగించాలని అన్నారు. రాజకీయ లబ్ధి, పార్టీ అభివృద్ధి కంటే అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి కుర్చి, వారి కళ్ళల్లో ఆనందం చూడాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దారు పి కృష్ణకాంత్, ఎండిఓ విజయ్ శేఖర్, నియోజకవర్గ పరిశీలకులు బొంతు సాంబశివారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, నన్నం మాణిక్యరావు, తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పట్టణంలోని 31, 24 వార్డుల్లో ఎంఎల్ఎ నరేంద్ర వర్మ పెన్షన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిషనర్ నిర్మల్ కుమార్, కావూరి శ్రీనివాసరెడ్డి, గొలపల శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణంలో తనిఖీ చేస్తున్న ఎడిఎ మోహనరావు

నిబంధనలకు లోబడి ఎరువులు విక్రయించాలి

ప్రజాశక్తి -కారంచేడు

నిబంధనలకు లోబడి ఎరువులు, పురుగు మందులు విక్రయించాలని వ్యవసాయ సంచాలకులు మోహనరావు సూచించారు. మండలంలోని కుంకలమర్రులో రెండు దుకాణాల్లో ఆయన గురువారం తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిషేధించిన పురుగు మందులు విక్రయించకూడదని చెప్పారు. పురుగు మందులను ఎంఆర్పి రేట్లకే విక్రయించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఒ కె సుధీర్ బాబు పాల్గొన్నారు.

97శాతం పెన్షన్ల పంపిణీ

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని 17 సచివాలయాల పరిధిలో 97శాతం పెన్షన్లు పంపిణీ చేసినట్లు స్పెషల్ ఆఫీసర్ ఎన్ వి రమణ తెలిపారు. పెద్ద ఉల్లగల్లు, పసుపుగల్లు గ్రామాల్లో పెన్షన్ల పంపిణీని ఆయన గురువారం పరిశీలించారు. అనంతరం స్థానిక ఎంపీడీఒ కార్యాలయంలో అధికారులతో మాట్లాడారు. మండలంలో 7181 పెన్షన్ల లబ్ధిదారులు ఉండగా వారిలో తొలిరోజు 6914 మందికి ఒక్కొక్కరికి రూ.4వేల చొప్పున, వికలాంగులకు రూ.6వేల చొప్పున పంపిణీ చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో అందుబాటులో లేని 267మంది మిగిలి ఉన్నారని, వారికి శుక్రవారం పంపిణీ చేస్తామని తెలిపారు. 7181మందికి రూ.3.04 కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. పెన్షన్ల పంపిణీలో సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు అంకిత భావంతో పాల్గొని పంపిణీ చేశారని అభినందించారు. కార్యక్రమంలో ఎంపీడీఒ ఆర్ జనార్ధన్, ఈఓఆర్డి టి శ్రీదేవి పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చంద్రబాబు

కూచిపూడిలో పెన్షన్ పంపిణీలో పాల్గొన్న ఆనందబాబు

చీరాలలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

ప్రజాశక్తి - వేమూరు

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సిఎం చంద్రబాబు వృద్ధులు వికలాంగులకు రూ.4వేలు పెన్షన్ విజయవంతంగా అందిస్తున్నారని శాసన సభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. అమర్తలూరు మండలం కూచిపూడి, వేమూరు మండలం పెరవలిపాలెం గ్రామాల్లో పెన్షన్ పంపిణీలో ఆయన స్వయంగా పంపిణీ చేశారు. చంద్రబాబుపై ప్రజలు పెట్టుకున్న నమ్మకానికి తగ్గట్లుగా పనిచేస్తారని చెప్పారు. కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు, ఆయా పంచాయతీల కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భట్టిప్రోలు : ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్ల పంపిణీని అధికారుల సహకారంతో విజయవంతంగా అందజేసినట్లు తహశీల్దారు ఎం శ్రీనివాసరావు తెలిపారు. సూర్యపల్లి పంచాయతీలోని తాతావారిపాలెంలో జరిగిన పెన్షన్ పంపిణీలో ఆయన పాల్గొన్నారు. పెద్దపులివర్రు పంచాయతీలోని జిలుగువారిపాలెంలో ఎంపిపి డివి లలితకమారి వృద్ధులకు పెన్షన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వాకా శేషుబాబు, టిడిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

కొల్లూరు : ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో రేపల్లె ఆర్డీఒ హేలా షారోన్ గురువారం పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఒ బిఎం లక్ష్మీ కుమారి, డిప్యూటీ తహశీల్దారు నిరంజన్ బాబు, ఆర్ఐ శివ త్రివేణి పాల్గొన్నారు.

పర్చూరు : ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని డీఎంహెచ్ఒ విజయమ్మ, ఆర్డిఒ గందం రవీంధర్ గురువారం పరిశీలించారు. పెన్షన్ లబ్ధిదారుల వద్దకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం 3వ సచివాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు.

చీరాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఎన్టిఆర్ భరోసా పెన్షన్ పంపిణీ లబ్ధిదారులకు సక్రమంగా అందించాలని ఎంఎల్ ఎంఎం కొండయ్య అన్నారు. పట్టణంలోని 18, 19వ వార్డులో ఆయన పెన్షన్ల పంపిణీ గురువారం ప్రారంభించారు. వివిధ వార్డుల్లో కమిషనర్ చక్రవర్తి, సచివాలయం ఉద్యోగులతో కలసి పంపిణీ తీరును పరిశీలించారు. అర్హులు అందరికీ ఇంటి వద్దనే పెన్షన్ అందజేయలని సూచంచారు. ఆయన వెంట టిడిపి నాయకురాలు సజ్జా హేమలత, గొడుగుల గంగరాజు, టిడిపి పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీను పాల్గొన్నారు.

యద్దనపూడి : అనంతవరం గ్రామంలో జరిగిన పంపిణీలో ఎంపిడిఒ శివ సుబ్రహ్మణ్యం న్టీఆర్ భరోసా పెన్షన్లను గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇఒఆర్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వేటపాలెం : అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎంఎల్ఎ ఎంఎం కొండయ్య అన్నారు. సిధూరుకాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేశారు. స్థానిక పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. లక్ష్మీపురం కాలనీలోని ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెండు నెలలుగా ఆరోగ్య కేంద్రం తెరవకపోవడానికి కారణాలు తెలుసుకున్నారు. వైద్య సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు, మాజీ సర్పంచి జంగిలి వెంకట రామారావు, సెక్రెటరీ పరణం పూర్ణకుమారి, ఎంపిడిఒ ఎంవిఎస్ శర్మ, స్పెషల్ ఆఫీసర్ రాజాదిబోరా, డిప్యూటీ తహశీల్దారు గరిక మహేశ్వరి, టిడిపి నాయకులు సజ్జా హేమలత పాల్గొన్నారు.

నూతన తహశీల్దార్లు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - కారంచేడు

నరసింహారావు

నెహ్రూ బాబు

నూతన తహశీల్దారుగా కె నరసింహారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల అనంతరం జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా చీరాల ఆర్డీఒ కార్యాలయం నుంచి ఆయన కారంచేడుకు వచ్చారు. ఈసందర్భంగా కార్యాలయ సిబ్బం ది ఆయనకు పుష్ప గుచ్చం ఇచ్చి ఆహ్వానం పలికారు.

అమృతలూరు : తహశీల్దారుగా కూచిపూడి నెహ్రూ బాబు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయనను తెలుగు దేశం అధ్యక్షులు గుట్టిపాటి భాను గంగాధర్ మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలవాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన అనేక సమస్యలను శాసన సభ్యులు నక్కా ఆనందబాబు సహకారంతో పరిష్కరించాలని భాను గంగాధర్ కోరారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ గొట్టిపాటి పూర్ణ కుమారి ఉన్నారు.

దేవిరెడ్డి మల్లిఖార్జునరావు

చుండూరు : తహశీల్దారుగా దేవిరెడ్డి మల్లికార్జునరావు బాధ్యతలు స్వీకరించారు. ఒంగోలు కలెక్టర్ కార్యాలయ ఎఒగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన బదిలీపై వచ్చారు. ఆయనను కార్యాలయం సిబ్బంది విఆర్ఒలు స్వాగతం పలికి పూలమాలతో అభినందించారు.

బి వెంకటేశ్వర్లు

కొల్లూరు : తహశీల్దారుగా బి వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు. ఆయన నెల్లూ రు అర్బన్ నుంచి బదిలీపై వచ్చారు. ఇసుక విషయంలో పోలీసు లతో మాట్లాడిన తర్వాత నిర్ణయాలు తీసుకుంటామన్నారు.

పర్చూరు : భూ సమస్యలు పరిష్కరిస్తానని తహశీల్దార్ పి బ్రహ్మయ్య అన్నారు. గురువారం ఆయన తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల అనంతరం జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన వినుకొండ నుండి బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు పనిచేసిన తహశీల్దారు సుబ్బయ్య నెల్లూరుకు బదిలీ అయ్యారు. నూతన తహశీల్దారుగా బాధ్య తలు స్వీకరించిన బ్రహ్మయ్యకు డిప్యూటి తహశీల్దారు శ్రీనివాసరావు, ఆరై ప్రేమ్ కుమార్, సిబ్బంది పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

తహశీల్దారు బ్రహ్మయ్య

ఎస్సీ వర్గీకరణ తీర్పు పట్ల హర్షం

ఆనందాన్ని వ్యక్తం చేస్తున్న విజయనగర కాలని గ్రామస్థులు

ప్రజాశక్తి - చీరాల

భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సి వర్గీకరణకు అనుకూలంగా గురువారం చరిత్రత్మకమైన తీర్పును ఇవ్వడంతో మండలంలోని విజయ నగర కాలనీలో ఎమ్మార్పీ జిల్లా అధ్యక్షులు బుడంగుంట్ల లక్ష్మీ నరసయ్య ఆధ్వర్యంలో ఎంఆర్పిఎస్, ఎంఎస్పి, ఎంఇఎఫ్, గ్రామ పెద్దలు సమక్షంలో భావోద్వేగంతో ఎస్సీ వర్గీకరణ తీర్పుని స్వాగతిస్తూ టపాసులు కాల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో విజయనగర్ కాలనీ గ్రామ పెద్దలు తేళ్ళ దేవదానం, దుడ్డు ఏసుపాదం, తేళ్ల లక్ష్మీశేఖర్, తేళ్ల చైతన్య, తేళ్ల వంశీ, పిడతల అభిషేక్, తేళ్ల లక్ష్మయ్య, తాళ్లూరి రాజా, తేళ్ల సుబ్బారావు, వెంకటస్వామి, చుండూరి నాగేశ్వరరావు, తేళ్ల సాంసన్, గొర్రెపాటి వందనం, కొమ్మూరి నల్లయ్య పాల్గొన్నారు.

భట్టిప్రోలు : ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై సుప్రీంకోర్టు ప్రకటించిన తీర్పు ద్వారా అందరికీ న్యాయం జరుగుతుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు. బాబు జగ్జీవన్ రామ్, ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కటికల కళాకారరావు, బొజ్జ మోహనరావు, చెరుకూరు దానియేలు, ఏసుప్రభు ప్రసాదు, బొజ్జ ఇశ్రాయేలు, గల్లా బుజ్జి బాబు చెరుకూరి ఆనంద్, ఇబ్రహీం బేగ్, తాండవ కృష్ణ పాల్గొన్నారు.

పంగులూరు : ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా సుప్రీకోర్టు తీర్పు వెల్లడించడంపై టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుటు వలపర్ల సుబ్బారావు హర్షం వ్యక్తం చేశారు.

మేదరమెట్ల : ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని ఎంఆర్పిఎస్ నాయకులు తేళ్ల శ్రీనివాసరావు, ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు మంద ఆమోస్ పేర్కొన్నారు.

బిడ్డకు తల్లిపాలు అమృతం

ప్రజాశక్తి - బాపట్ల

తల్లిపాలు బిడ్డకు సంజీవనితో సమానమని, ప్రసవం అయిన వెంటనే తప్పక ముర్రు పాలు పుట్టి బిడ్డకు త్రాగించాలని వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి ఎస్ విజయమ్మ అన్నారు. ఈనెల 1నుండి 7వరకు తల్లిపాల వారోత్సవాలు జరుగుతాయని తెలిపారు. అప్పుడే పుట్టిన శిశువుకు ముర్రుపాలు వ్యాధి నిరోధక శక్తిలా పనిచేస్తాయని అన్నారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల రొమ్ము క్యాన్సర్ వంటి రుగ్మతలు దరిచేరవని అన్నారు. కార్యక్రమంలో డిఐఓ టి వెంకటేశ్వర్లు, డిసిహెచ్ ఎస్ శేషు కుమార్, ప్రసూతి వైద్య నిపుణులు విజయలక్ష్మి, బ్రహ్మాం, డిప్యూటీ డెమో బి మరియమ్మ, సిహెచ్ఓ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వేటపాలెం : మండలంలోని రామన్నపేట అంగన్‌వాడి కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. వ్యాధి నిరోధక శక్తిని కలిగించేందుకు తల్లిపాలు ఎంతో అవసర మని ఐసిడిఎస్ సూపర్వైజర్ సజ్జా పుష్పవల్లి వివరించారు. అంగనవాడి కార్యకర్తలు నాగూర్ బి, అలివేలు, రజని, కృష్ణవేణి పాల్గొన్నారు.

చెరుకుపల్లి : నవజాత శిశువులకు తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ధనలక్ష్మి అన్నారు. గుల్లపల్లి పంచాయతీలో గురవారం తల్లిపాల అవగాహన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి సోహైల్ అహ్మద్, ఎఎన్ఎం సరిత, అంగన్‌వాడీ కార్యకర్తలు, బాలింతలు, గర్భవతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
7
శుక్రవారం 2 ఆగస్టు 2024

గృహ నిర్మాణాలు పూర్తయ్యేలా చూడండి

- ప్రభుత్వం దృష్టికి గృహ నిర్మాణ సమస్యలు
- అధికారులకు కలెక్టర్ తమీమ్అన్సారియా ఆదేశం



గృహ నిర్మాణాలపై సమీక్షిస్తున్న కలెక్టర్ తమీమ్అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రభుత్వ సహాయంతో ప్రారంభమైన గృహ నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో గురువారం గృహ నిర్మాణ సంస్థ, టిడ్కో ఆధ్వర్యంలో చేపట్టిన ఇళ్ల నిర్మాణ స్థితిగతులపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. జిల్లాలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలలో పూర్తి అయినవి, వివిధ దశలలో ఉన్నవాటి వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు కలెక్టర్‌కు వివరించారు. నిర్మాణాలు పూర్తి కావడంలో ఎదురవుతున్న ఇబ్బందులపై ఆమె ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లబ్దిదారులందరూ త్వరగా ఇళ్లు పూర్తి చేసుకునేలాగా చూడాలని, ఈ క్రమంలో ఎదురయ్యే సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానన్నారు. జిల్లా స్థాయిలో సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని ఆమె దిశానిర్దేశం చేశారు. టిడ్కో కాలనీలలో మౌలిక సదుపాయాల కోసం చెల్లింపులు జరిగిన పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఈమని పేరయ్య, ఒంగోలు, మార్కాపురం ఈఈలు పెరుగు శ్రీనివాస ప్రసాద్, వి. దాశరథిశర్మ, అన్ని నియోజకవర్గాల డిఈఈలు, టిడ్కో ఈఈ జి.వెంకటేశ్వరరావు, డిఈఈ కె.వీరబ్రహ్మాచారి పాల్గొన్నారు.

ఉన్నత విద్య అభివృద్ధిపై మాగుంట ప్రశ్న

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దేశంలో ఉన్నత విద్య అభివృద్ధికి కేంద్రం తీసుకుంటున్న చర్యలపై ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి డాక్టర్ సుకాంత మజుందార్ సమాధానమిస్తూ జాతీయ స్థాయి సర్వే 2021-22 ప్రకారం దేశంలో ఉన్నత విద్య స్థూల నమోదు నిష్పత్తి 28.4గా ఉందన్నారు. ఉన్నత విద్యా సంస్థలలో 2.26 కోట్ల మంది విద్యార్థులు నమోదు కాగా, 2.07 కోట్ల మంది విద్యార్థినిలు నమోదయ్యారని తెలిపారు. దేశంలోని ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసి విద్యార్థులకు ప్రభుత్వం పలు ఉపకార వేతనాలు, ఫెలోషిప్స్ ఉన్నత విద్యా శాఖ, విశ్వవిద్యాలయ గ్రాంట్స్ కమిషన్, అఖిల భారత సాంకేతిక విద్యా మండలి, సామాజిక న్యాయం సాధికారత, గిరిజన సంక్షేమం, మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. ఉన్నత విద్య రాష్ట్రాల అంశమని, వీటి అభివృద్ధికి కేంద్రం రాష్ట్రాలు ప్రయత్నిస్తాయన్నారు. చదువులో విద్యార్థుల స్టేటస్ పెంచటానికి, కళాశాలలు పెంపుదల, ఆర్థిక సహాయం అందించడం, అత్యంత నాణ్యమైన కోర్సులు నేర్చుకోవటానికి ఆన్ లైన్ కార్యక్రమాల ఏర్పాటు, ఇష్టమైన చదువును ఎంచుకొనుటకు సరళమైన మార్గాల ఏర్పాటు, 13 భాషలలో జెఈఈ, నీట్, కామన్ యూనివర్సిటీ ప్రవేశ పరీక్షల నిర్వహణ వంటి పలు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నమోదుకాబడిన కళాశాలలు స్థాయి సంస్థలు 2014-15 లో 760 ఉండగా, 2021-22 నాటికి 1,168 పెరిగాయన్నారు. కాలేజీలు 2014-15 లో 38,498 ఉండగా 2021-22 లో 45,473 పెరిగాయన్నారు. కేంద్ర బడ్జెట్‌లలో 2021-22 లో రూ. 93,224 కోట్లు, 2022-23 లో రూ. 1,04,277 కోట్లు, 2023-24 లో రూ. 1,12,899 కోట్లు , 2024-25 లో రూ. 1,21,117 కోట్లు కేటాయింపులు జరిగాయని కేంద్ర మంత్రి తెలియజేశారు.

3న ఎంపీ మాగుంట పర్యటన

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఈ నెల 3న పలు కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఉదయం 8 గంటలకు ఒంగోలు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 11.30 గంటలకు ఒంగోలులో స్థానికంగా జరిగే కార్యక్రమాలకు హాజరవుతారు. మధ్యాహ్నం 1 గంటకు ఒంగోలు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 5 గంటలకు ఒంగోలులో జరిగే స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. సాయంత్రం 6 గంటలకు ఒంగోలు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

బడి మానేసిన బాలికకు 'కస్తూరిబా'లో అవకాశం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని అమానుగుడిపాడు ఎస్సీపాలెంనకు చెందిన దివ్యాంగుడైన అందుగుల మార్క్ కుమార్తె అందుగుల దయామనికి యర్రగొండపాలెంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో చేర్పుకున్నారు. ఆ బాలిక ఐదో తరగతిలో బడి మానివేసి యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర్లో గల టీ కొట్టులో రెండు సంవత్సరాలుగా పనిచేస్తోంది. గమనించిన ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ దేవర యాదిద్య ఆ బాలిక తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి పాఠశాలలో చేరుటకు ఒప్పించారు. ఎంఈవో పి ఆంజనేయులుకు సమాచారం అందించారు. ఆయన కేజీబీవీ ప్రిన్సిపాల్ తిరుమలాదేవితో మాట్లాడి సీటు ఇప్పించారు. దీంతో ఆ బాలిక చదువుకునేందుకు పాఠశాలలో చేరింది. ఈ కార్యక్రమంలో సిఆర్ఎంటి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

బాలికను పాఠశాలలో చేర్పిస్తున్న దృశ్యం

ఉభయ దేవాలయాలను సందర్శించిన కమిషనర్

ప్రజాశక్తి-త్రిపురాంతకం

త్రిపురాంతకం మండలంలోని వెలసిన పార్వతి సమేత త్రిపురాంతకేశ్వర, బాలాత్రిపుర సుందరీదేవి ఆలయాలను రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమీషనర్ సత్యనారాయణ గురువారం సందర్శించారు. గురువారం ఆలయ కార్యనిర్వాహకులు చెన్నకేశవ రెడ్డి, ఆలయ అర్చకులు ఆయనను అధికార లాంచనలతో స్వాగతం పలికారు. శివాలయంలో అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు. ఆయన వెంట ఆలయ సిబ్బంది ఉన్నారు.

పూజా కార్యక్రమంలో కమిషనర్

ధర మరింత తగ్గించి సరుకుల విక్రయాలు

జేసీ సుబ్బారావు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కౌంటర్ల ద్వారా ధరలు మరింతగా తగ్గించి అందిస్తున్న బియ్యం, కందిపప్పును ప్రజలందరూ వినియోగించుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టరు బి. సుబ్బారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటరును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రాష్ట్రంలో కందిపప్పు ధర బహిరంగ మార్కెట్‌లో రూ.181 పలుకుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రత్యేక కౌంటర్ల ద్వారా దేశవాళీ కందిపప్పును నిన్నటి వరకు కిలో రూ.160కు అమ్మకం చేశారని గురువారం నుంచి రూ.10 తగ్గించి రూ.150కే అందిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా స్టీమ్డ్-బిపిటి, సోనామసూరి బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కిలో రూ. 49 నుంచి రూ.48 లకు, రా రైస్ బిపిటి, సోనామసూరి లను రూ.48 నుంచి రూ. 47కే అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. సవరించిన ధరలకు సంబంధించి ఏర్పాటు చేసిన బోర్డులను అన్ని కౌంటర్ల ముందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తనిఖీలలో జిల్లా సంయుక్త కలెక్టరు వెంట జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఇ.బి. విలియమ్స్ , సి.ఎస్.డి.టి బి ఓంకార్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

తల్లి పాలే బిడ్డకు అమృతం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

అమృతతుల్యమైన తల్లిపాల విలువను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సిడిపివో ఎం పద్మావతి అన్నారు. గురువారం యర్రగొండపాలెం మండలంలోని సర్వాయిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లులతో సమావేశం నిర్వహించారు. పద్మావతి మాట్లాడుతూ తల్లి పాల ప్రయోజనాలపై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. భవిష్యత్తును నిర్దేశించే ఆరోగ్యవంతమైన యువత తల్లి పాల ద్వారానే సాధ్యమన్నారు. తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని చెప్పారు. బిడ్డకు మొదటి టీకా తల్లిపాలేనన్నారు. తాగితే బిడ్డకు తాపిస్తే తల్లికి ఎన్నో విధాలైన ప్రయోజనాలు ఉంటాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ బిడ్డకు ఆరు నెలల వయసు వచ్చే వరకు తప్పనిసరిగా తల్లి పాలు మాత్రమే తాపించాలన్నారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ కెవి సుబ్బమ్మ, తెలుగు రైతు అధ్యక్షుడు పోకా వెంకట సుబ్బయ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు రాజేశ్వరి, రమణమ్మ, విజయ సుబ్బమ్మ పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పుపై హర్షం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గర్నెపూడి వినయ్ మాదిగ హర్షం వ్యక్తం చేశారు. గురువారం యర్రగొండపాలెంలోని అంబేద్కర్ బొమ్మ సెంటర్ బాణాసంచా కాల్చారు. స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా వినయ్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు ఉందని ఏడుగురు జడ్జిలతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం తీర్పు వెలువరించిందని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పును పేదవర్గాలకు అండగా నిలబడడం కోసం ఇచ్చిన తీర్పుగా భావిస్తున్నామని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చేదురి గంగయ్య మాదిగ, బరిగేల ఏసుదాసు మాదిగ, చేదురి సుధాకర్ మాదిగ, చేదురి అశోక్ మాదిగ, ఆనంద్ మాదిగ, అర్జున్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

పోతురాజు కాలువను పరిశీలిస్తున్న కలెక్టర్

నగరంలో కలెక్టర్ విస్తృత పర్యటన

పోతురాజుకాలువ పరిశీలన

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా గురువారం ఒంగోలు నగరంలో విస్తృతంగా పర్యటించారు. కబాడీపాలెం, తూర్పుక్రిస్టియన్‌పాలెంలో అధికారులు, సచివాలయ సిబ్బందితో కలిసి సామాజిక భద్రత కింద లబ్ధిదారులకు అందజేస్తున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. పలువురు లబ్ధిదారులకు ఆమె స్వయంగా పింఛన్లను అందజేశారు. అనంతరం గుంటూరు రోడ్డులో పోతురాజు కాలువను పరిశీలించారు. కాల్వ పూర్వపరాలను అడిగితెలుసుకున్నారు. ఎక్కడ ప్రారంభం అవుతుంది...! ఎక్కడ ముగుస్తుంది.? కాల్వ పూడికతీత, పునరుద్ధరణ పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోతురాజు కాలువ ద్వారా నగరానికి ఉన్న ఉపయోగాలు, మురుగునీటి వ్యవస్థ నిర్వహణ, పునరుద్ధరణ పనుల గురించి అధికారులు కలెక్టర్‌కు వివరించారు. తరువాత నగరంలోని రెండు సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను, ఫిల్టర్‌బెడ్లను పరిశీలించారు. నీటి నిల్వలు, ట్యాంకుల కెపాసిటీ, పంపింగ్ విధానం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నగరంలోని నీటి సరఫరా వ్యవస్థ, నిర్వహణకు సంబంధించిన విషయాలను కార్పొరేషన్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. తరువాత కొప్పోలులోని మురుగునీటిని శుద్ధిచేసే సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను పరిశీలించారు. సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ వల్ల కలిగే ఉపయోగాలు, దాని నిర్వహణ గురించి అధికారులను అడిగితెలుసుకున్నారు. కలెక్టర్ వెంట నగరపాలక సంస్థ కమిషనర్ ఎం జస్వంతరావు, ఇంజనీర్ రహంత్ జానీ, డిఈఈ గణపతి, శానిటరీ సూపర్‌వైజర్ ఎస్ పిచ్చయ్య, ఎనిమిదో డివిజన్ కార్పొరేటర్ సంద్రపాటి వార్డ్స్ వర్త్, తదితరులు ఉన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు నివేశనా స్థలాలు ఇవ్వాలి: సిపిఐ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

అర్హులైన భవననిర్మాణ కార్మికులకు నివేశ స్థలాలు ఇవ్వాలని సిపిఐ సీనియర్ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం యర్రగొండపాలెంలోని సిపిఐ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆ సంఘం అధ్యక్షులు పీరా సాహెబ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులను జగన్ ప్రభుత్వం నవరత్నాలకు మళ్లించడంతో సంక్షేమ బోర్డు నిర్వీర్యం అయిపోయిందన్నారు. నూతన ప్రభుత్వం మరలా సంక్షేమ బోర్డును పునరుద్ధరించి పెండింగ్‌లో ఉన్న క్లైమ్స్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టాపీ వర్కర్లు అనేక మందికి సొంత భవనం లేక అద్దె భవనాలలో నివసిస్తున్నారని వారికి వెంటనే నివేశ స్థలాలు కేటాయించి భవనాలు నిర్మించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఆవుల యోగయ్య, అన్వర్ భాష, కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

'ఉపాస్'లో ప్యాంక్రియాస్ ఆపరేషన్ విజయవంతం

- ప్యాంక్రియాస్ ట్యూమర్ క్యాన్సర్ రుద్దైంది..
- గ్యాస్ట్రో సర్జికల్ ఎంట్రాలజీ డాక్టర్ ఉప్పలపాటి శ్రీనివాసులు

వివరాలు వెల్లడిస్తున్న డాక్టర్ ఉప్పలపాటి శ్రీనివాసులు

ప్రజాశక్తి-ఒంగోలు

ఒంగోలు నగరంలోని ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ప్యాంక్రియాన్ ట్యూమర్ క్యాన్సర్ ఆపరేషన్‌ను 27 సంవత్సరాల మహిళకు విజయవంతంగా నిర్వహించామని ఉపాస్ సూపర్ స్పెషాలిటీ గ్యాస్ట్రో సర్జికల్ ఎంట్రాలజీ సర్జన్ డాక్టర్ ఉప్పలపాటి శ్రీనివాసులు తెలిపారు. హాస్పిటల్‌లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. 27 సంవత్సరాల మహిళ గత మూడు నెలలుగా పొట్టపై భాగంలో గడ్డతో బాధపడుతోంది. ఆ మహిళకు అల్ట్రా స్కానింగ్ సిటీ స్కానింగ్ ద్వారా ప్యాంక్రియాన్ ట్యూమర్ క్యాన్సర్‌గా గుర్తించాం. ఆమెకు ఐదు గంటల పాటు తనతో పాటు ముగ్గురు డాక్టర్ల టీం డాక్టర్ పవన్, డాక్టర్ నవాజ్, డాక్టర్ మనోజ్ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించాం. ఐదు రోజుల్లో డిశ్చార్జ్ చేశాం. ఇలాంటి అరుదైన ఆపరేషన్ల కోసం గతంలో చెన్నై, హైదరాబాద్ ప్రాంతాలకు వెళ్లేవారు. ప్రస్తుతం ఒంగోలు నగరంలోనే ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అతి తక్కువ ఖర్చుతో విజయవంతంగా ఆపరేషన్ నిర్వహిస్తున్నాం. ఇది ఉపాస్ హాస్పిటల్‌కు గర్వకారణమని డాక్టర్ ఉప్పలపాటి శ్రీనివాసులు అన్నారు. ఒంగోలు ఉపాస్ హాస్పిటల్‌లో లివర్, ప్యాంక్రియాన్, గ్యాస్ట్రిక్, పేగుకు వచ్చే సంబంధిత క్యాన్సర్లు అతి తక్కువ ఖర్చుకే తమ హాస్పిటల్‌లో నిర్వహిస్తున్నామని ఉపాస్ హాస్పిటల్ డైరెక్టర్స్ డాక్టర్ ఉమాపతిచౌదరి, డాక్టర్ ప్రకాష్, డాక్టర్ అనిల్, డాక్టర్ అనపర్తి శ్రీనివాస్ తెలిపారు. ఉపాస్ హాస్పిటల్‌ను కేవలం వ్యాపార దక్పథంతోనే కాకుండా సామాజిక బాధ్యతతో నిర్వహిస్తున్నామని, ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు.

'వెలిగొండ'ను పూర్తి చేసేందుకు కృషి

మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తానని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి అన్నారు. గురువారం పెద్దదోర్నాలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి రవి మాట్లాడుతూ గత ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయకుండానే పూర్తి చేసినట్లు ప్రారంభోత్సవాలు చేసిందని ఆరోపించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టుకు గేట్లు పడిపోతే పెట్టించలేకపోయిందని ఎద్దేవా చేశారు. ఈ రెండు ప్రాజెక్టుల కోసం కృషి చేస్తానన్నారు. పింఛన్ ఒకేసారి రూ.వెయ్యిను పెంచి వృద్ధులు, వితంతువులకు అండగా నిలిచిన ప్రభుత్వం తమదేనన్నారు. వికలాంగులకు రూ.మూడు వేలు పెంచిన ఘనత తమకే దక్కుతుందన్నారు. ఒకేరోజూ 99 శాతం పింఛన్ల పంపిణీ జరిగిందన్నారు. జిల్లాలో మూడు లక్షల మందికి ఒకేరోజూ పింఛన్లు అందించిన ఘనత తమదేనన్నారు. చెంచుగూడేల్లో విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. దోర్నాల పట్టణంలో అవసరమైన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయిస్తానన్నారు. మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మార్కాపురం సబ్‌కలెక్టర్ రాహుల్ మీనా, టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, డిఎల్‌డివో సాయికుమార్, ఎంపిడివో నాసర్‌రెడ్డి, తహశిల్దార్ కె దాసు, టిడిపి మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి, జనసేన మండల కన్వీనర్ మురళి, టిడిపి నాయకులు భట్టు సుధాకర్‌రెడ్డి, అంబటి వీరారెడ్డి, మాబు, సుబ్బారెడ్డి, రామిరెడ్డి, జంగిలి పిచ్చయ్య, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

98 శాతం పింఛన్లు పంపిణీ

- కుటుంబ అవసరాల కోసం వినియోగించుకోవాలి
- కలెక్టర్ వెంకటమురళి

పింఛన్ పంపిణీ చేస్తున్న కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా, కర్లపాలెం

బాపట్ల జిల్లాలో గురువారం ఒక్క రోజే 98 శాతం పెన్షన్‌ల పంపిణీ జరిగింది. ఉదయం 6 గంటలకే జిల్లా కలెక్టర్ వెంకటమురళి అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు నేరుగా అందజేశారు. కర్లపాలెం మండలం ఇందిరా నగర్‌లో అర్హులైన లబ్ధిదారుల ఇంటికి వద్దకు వెళ్లి పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పింఛన్ నగదును ఏ ఏ అవసరాలకు వినియోగిస్తున్నారు అంటూ కలెక్టర్ లబ్ధిదారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద, బలహీన వర్గాల వారికి రాష్ట్రప్రభుత్వం అందజేస్తున్న పెన్షన్‌ను కుటుంబ అవసరాల కోసం వినియోగించుకోవాలని సూచించారు. బాపట్ల జిల్లాలో 2,32,045 మంది పెన్షన్ లబ్ధిదారులు ఉన్నారన్నారు. వీరికి రూ.96.56 కోట్ల నగదు ప్రభుత్వం ఖర్చు పెడుతుందని వివరించారు. దుర్వ్యసనాలు ఉన్న కుటుంబ సభ్యులకు పెన్షన్ నగదు ఇవ్వవద్దని లబ్ధిదారులకు కలెక్టర్ సూచించారు. కలెక్టర్ పర్యటనలో భాగంగా కర్లపాలెం పంచాయతీలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉన్న విషయాన్ని గమనించారు. పారిశుధ్య పనులు చేస్తున్నట్లుగా లేదన్నారు. ఈగలు, దోమలు ముసురుతుంటే పంచాయతీ అధికారులు ఏమి చేస్తున్నారని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు నిర్లిప్తం వీడి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచకుంటే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట డిఆర్‌డిఏ పీడి పిచ్చిరెడ్డి, బాపట్ల ఆర్డిఓ రవీందర్, డిపిఓ, ఎంపీడీవో ఇతర అధికారులు పాల్గొన్నారు.

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులుగా 'మాగుంట'

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

చంద్రబాబును కలిసిన మాగుంట

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి నియమితులయ్యారు. 15 మంది సభ్యులు ఉన్న పబ్లిక్ అకౌంట్స్ కమిటీ పదవీ కాలం 2025 ఏప్రిల్ 30 వరకు ఉంటుంది. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఎన్నికలలో 15 మంది సభ్యులు ఏకగ్రీవంగా నియమించబడ్డారని, అందులో నామినేషన్ వేసిన తాను కమిటీ సభ్యులుగా నియమించబడినట్లు ఎంపి మాగుంట తెలియజేశారు. ఈ సందర్భంగా తనను నియమించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎంపీ మాగుంట కృతజ్ఞతలు తెలియజేశారు.

చెంచులకు 'ఉపాధి' కల్పిస్తాం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

ప్రజాశక్తి కథనానికి స్పందన

'చెంచులకు ఉపాధి దొరికేనా' అనే శీర్షికతో జులై 31వ తేదిన ప్రజాశక్తి దినపత్రికలో వార్త ప్రచురితమైంది. దీనికి జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు డాక్టర్ బి అర్జున్‌రావు స్పందించారు. ప్రస్తుతం చెంచుల ఖాతాల్లో ఉపాధి వేతనాన్ని జమ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు చెంచులకు ఉపాధి వేతనం చెల్లించేలా కృషి చేస్తామని తెలిపారు.

నిధులు మంజూరు కాగానే నిర్మాణాలు పూర్తి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రజాశక్తి కథనానికి స్పందన

'అసంపూర్తిగా అంగన్ వాడీ కేంద్రాలు..అద్దె భవనాల్లో మగ్గుతున్న చిన్నారులు' అనే శీర్షికతో జులై 31వ తేదిన ప్రజాశక్తి దినపత్రికలో కథనం ప్రచురితమైంది. దీనికి యర్రగొండపాలెం సీడీపీవో ఎం పద్మావతి స్పందించారు. యర్రగొండపాలెం ప్రాజెక్టు పరిధిలో నాడు-నేడు ఫేజ్- 2 కింద మంజూరైన అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని, నిధులు మంజూరు కాగానే వాటిని పూర్తి చేయిస్తామని తెలిపారు. అలాగే చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎటువంటి అసౌకర్యాలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు.

పండగలా పింఛన్ పంపిణీ కార్యక్రమం

మంత్రి నిమ్మల రామానాయుడు

మాట్లాడుతున్న మంత్రి రామానాయుడు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

రాష్ట్రంలో పింఛన్ పంపిణీ కార్యక్రమం పండుగలా ఉందని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. గురువారం ఆయన దోర్నాల వచ్చిన సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వంలోలా విడతల వారీగా కాకుండా ఒకేసారి రూ.వెయ్యి పెంచి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వం అన్నారు. గతంలో నిరాదరణకు గురైన వృద్ధులు, వితంతువులు ఇచ్చిన రూ.3 వేలు పింఛన్‌ను రూ. నాలుగు వేలకు పెంచామన్నారు. దివ్యాంగులకు ఇచ్చే రూ.మూడు వేలు పింఛన్‌ను రూ. ఆరు వేలకు పెంచి ఇస్తామని మ్యానిఫెస్టోలో చెప్పినట్లు అమలు చేస్తున్నామని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.15 వేలు అందిస్తున్నామన్నారు. గతంలో పింఛన్ పంపిణీ సాధ్యం కాదని వైసీపీ నాయకులు అసత్య ప్రచారం చేశారని గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో రూ.వెయ్యి పెంచడానికి ఐదు సంవత్సరాలు పట్టిందన్నారు. తాము ఒకేసారి రూ. వెయ్యి పెంచి నేరుగా గడపగడపకు వెళ్లి పింఛన్ పంపిణీ చేస్తున్నామన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే ఇళ్లకే వెళ్లి పంపిణీ చేస్తున్నారని చెప్పారు. ఎన్నికల సమయంలో పింఛన్‌ల కోసం వృద్ధులు, వికలాంగులను బ్యాంకుల చుట్టూ, సచివాలయాల చుట్టూ తిప్పారని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించక పోయినా పింఛన్ల పంపిణీ ఆపలేదన్నారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, టిడిపి మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి, జనసేన మండల కన్వీనర్ మురళి, టిడిపి నాయకులు భట్టు సుధాకర్‌రెడ్డి, అంబటి వీరారెడ్డి, మాబు, సుబ్బారెడ్డి, రామిరెడ్డి, జంగిలి పిచ్చయ్య, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.